RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 72 పేజీలు: 08 బుధవారం 27 ఆగస్టు 2025



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఖిల్లా..



ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ ఖిల్లా.. వరంగల్ జిల్లా అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆనాడు అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు జరిగిన పాదయాత్రలో వర్ధన్నపేట శాసనసభ్యుడు అరూరి రమేష్, గొప్ప నాయకుడు అని చెప్పుకునే ఎర్రబెల్లి దయాకర్ రావును ఓడిస్తామని చెప్పి మరీ ఆ సీట్లు కై వసం చేసుకున్నామన్నారు.వరంగల్ జిల్లా అంటేనే రాజకీయాలకు అడ్డా అన్నారు. మరో మూడేళ్ల పాలన ప్రజలతో శభాష్ అనిపించుకొని 100 సీట్లతో అధికారంలోకి వచ్చాక ఇదే వర్ధన్నపేటలో విజయోత్సవ సభ చేస్తామని అన్నారు.

# యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటే.. సిఎం, మంత్రులు ఎక్కడ?

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. యూరియా కోసం రైతులు ధర్నాలు చేస్తుంటేసిఎం, మంత్రులు ఎక్కడ? అని ప్రశ్నించారు. సమస్యలు ఇక్కడుంటే సిఎం, మంత్రులు ఉండేది ఢిల్లీ, బీహార్ లోనా? అని కెటిఆర్ నిలదీశారు.





# హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో బుధవారం బడా గణేశ్ కొలువు ఉత్సవం జరుగనున్నందున, బుధవారం నుంచి సెప్టెంబర్ 6 వరకు చుట్టుపక్కల ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు

# వైద్యసేవల్లోనూ కాంగ్రెస్ సర్కారువిఫలం

ప్రజా గొంతుక డెస్క్ వ్యవసాయరంగమే కాదు.. ప్రాథమిక వైద్యసేవలు అందించడంలోనూ కాంగ్రెస్ సర్కార్ పూర్తి గా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ ఆస్పత్రులు చూపిన నిర్లక్ష్యవైఖరి రైతు మరణానికి కారణమైందని, ఇది ప్రభుత్వ హత్య అని మంగళవారం ఎక్స్‌లో ఆరోపించారు.

# మీ బతుకంతా మోసమేనా?

ప్రజా గొంతుక డెస్క్ వికలాంగుల పెన్షన్ కోతపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. “చంద్రబాబూ..మీ బతుకంతా మోసమేనా? మీరొక ఘరానా మోసగాడని ఈ 15 నెలల పరిపాలనా కాలంలో ప్రతిరోజూ రుజువవుతూనే ఉంది. ప్రజలకు ఏం చెప్పి మీరు అధికారంలోకి వచ్చారు? ఇప్పుడు ఏం చేస్తున్నారు?” అంటూ ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ నిలదీశారు.“అధికారంలోకి వస్తే జగన్ ఇస్తున్న పథకాలేకాదు, అంతకుమించి ఇస్తామన్నారు. సూపర్ సిక్స్ అన్నారు, సూపర్ సెవెన్ అన్నారు. కానీ ఇదివరకే ఉన్నవాటికి మంగళం పాడేయడమేకాదు, తప్పక ఇవ్వాల్సిన వాటికి కూడా కోతలు పెడుతున్నారు.







# సాదాబైనామాల పరిష్కారానికి భూభారతిదారి

ప్రజా గొంతుక డెస్క్ భారతి చట్టం ద్వారా సాదాబైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.వీటిపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం తొలగించిందని, ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు. సాదాబైనామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందన్నారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని, కానీ ఆర్వోఆర్ 2020 చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు.

# ఒవైసీని ఎందుకు గెలిపిస్తాం

## రాజీనామా చేసే ధైర్యం ఉందా..?



ప్రజా గొంతుక డెస్క్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతున్నారు.. అప్పటివరకు వేచి ఉండటం వేస్ట్.. ఉన్నపళంగా శాసనసభను రద్దు చేసి ఎన్నిలకు వెళ్దామా? అనిబీజేపీ ఎంపీ రఘునందన్ రావు అడిగారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్న వ్యక్తి ఏది పడితే అది మాట్లాడటం సరికాదని అన్నారు. తాము ఓట్ చోరీచేస్తే.. మీరు ఎనిమిది సీట్లలో ఎలా గెలిచారని ప్రశ్నించారు. అసలు ఓట్ చోరీ చేసే అవకాశమే ఉంటే అసదుద్దీన్ ఒవైసీని గెలవనిస్తామా? అని అన్నారు.అనవసర ఆరోపణలు చేయడం కరెక్ట్ కాదు.. దమ్ము ఉంటే కాంగ్రెస్ ఎంపీలు అందరూ రాజీనామా చేయండి.. మేము కూడా ఎనిమిది మంది ఎంపీలం రాజీనామా చేస్తాం.. కొత్త ఓటర్ లిస్ట్‌తో మళ్లీ ఎన్నికలకు వెళ్దాం అని సవాల్ చేశారు.





సాదాబైనామాల క్రమబద్ధీకరణకు

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

ప్రజా గొంతుక డెస్క్ సాదాబైనామాల క్రమబద్ధీకరణకు హైకోర్టు గ్రీన్సిగ్నల్ ఇచ్చింది. 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు స్వీకరించిన దరఖాస్తులకు అంగీకారంతెలిపింది.సాదాబైనామాల క్రమబద్ధీకరణకు 2020 అక్టోబర్ 10న ప్రభుత్వం జీవో విడుదల చేయగా.. దానిపై హైకోర్టు అదే ఏడాది నవంబర్లో స్టే విధించింది. ప్రభుత్వ వివరణతో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు తాజాగా అనుమతించింది.

RNI:TGTEL/25/A1032

ప్రత్యేక

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు      చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## పల్లెల్లో, ఫీవర్ సర్వే చేస్తున్న ఆశ వర్కర్స్ :

సత్తుపల్లి ఆగస్టు26,ప్రజా గొంతుక న్యూస్/న్యూస్:ఖమ్మంజిల్లా వేంసూరుమండలపరిధిలోనిమర్లపాడు,లచ్చన్నగూడెం,భీమవరం,వేంసూరం,బీరాపల్లి,కుంచపర్తి,కొండేగట్ల,లింగపాలెం తదితర గ్రామాలలో క్షేత్రస్థాయిలో పని చేసే ఆశ వర్కర్స్ వర్షంలో సైతం తడుస్తూ కాలినడకతో ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వే,పరిసరాల పరిశుభ్రతపై సర్వేలు చేస్తున్నారు.అనారోగ్యం ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని,అన్ని రకాల మందులు, ఔషధాలు,వైద్యులు అందుబాటులో ఉన్నారని తెలుపుతున్నారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,కాచి చల్లార్చిన త్రాగు నీరు మాత్రమే సేవించాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## స్థానిక సమస్యలపై సర్వే చేస్తున్న సిపిఎం నాయకులు



:సత్తుపల్లిఆగష్టు 26,ప్రజా గొంతుక న్యూస్: దళిత కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలి"స్థానిక సమస్యలపై సిపిఐ (ఎం) సర్వే ఖమ్మంజిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామం పాత దళిత కాలనీలో ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని, డ్రైనేజీలు నిర్మించాలని సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గంగారం సీపీఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో మంగళవారం దళిత కాలనీలో సమస్యలపై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన వారి పేర్లు లిస్ట్ లో పేర్లు వచ్చిన ఇందిరమ్మఇండ్లు ఇవ్వలేదన్నారు.ఈ కాలనీలో 16 మంది అర్హులైన వారు ఉన్నారు అయినా ఒక్కరికైనా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో కూడా ఈ కాలనీ వారికి ఇండ్లు ఇవ్వలేదు, తాటాకులు, రేకుల ఇండ్లలో ఉంటున్నారు వర్షం వస్తే కురుస్తున్నాయి. ఇండ్లపై పరదాలు కప్పుకొని నివాసం ఉంటున్నారు అన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అరులైన వారందరికీ రెండో విడతలోనైనా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉన్నందున పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. డ్రైనేజీలు లేక నీరు ఇళ్లలోకి వస్తుందన్నారు. నీరు నిలవ ఉండకుండా పేరుకుపోయిన మురికిని తొలగించాలన్నారు. దోమల మందులు పిచికారి చేయాలని ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో: పార్టీ మండల కమిటీ సభ్యులు కొత్తపల్లి రఘు,కావూరి వెంకటేశ్వరరావు,కువ్వారపు నాగరాజు, రాంబాబు, నాగ శేషు, ప్రమీల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## ఏకగ్రీవంగా,డివైఎఫ్ఐ మండల కమిటి ఎన్నిక,

సత్తుపల్లి ఆగస్టు26, ప్రజా గొంతుక న్యూస్: సీపీఎం పార్టీ అనుబంధ యువజన సంఘమైన భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఖమ్మంజిల్లా తల్లాడ మండల కమిటిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికలాదికారిగ జిల్లా నేత సత్తెనపల్లి నరేష్ వ్యవహరించారు.అధ్యక కార్యదర్శులుగా కొత్తపల్లి మహేష్,వంగూరి సుందరరావు లను వారితో పాటు మరో 16 మందిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నట్లు నరేష్ మీడియాకు తెలిపారు.ఎన్నికైన వారికి సీపీఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థి యువజన సమస్యలపై అధ్యయనం చేసి పోరాటాలు చేయాలని సీపీఎం,డివైఎఫ్ఐ జిల్లా కమిటీలు అండగా ఉంటాయని తెలిపారు.




## మట్టి వినాయక పంపిణీ

కుత్బుల్లాపూర్ ఆగస్టు 26 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవి నగర్ లో కల ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ లో ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరపున చైర్మన్ అండ్ ఫౌండర్ సొంటిరెడ్డి పున్నా రెడ్డి విద్యార్థులకు మట్టి గణపతుల ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని మనమందరం మట్టి విగ్రహాలనే ఏర్పాటు చేయాలని దానివల్ల పర్యావరణం కాపాడ బడుతుందని విద్యార్థులకు సూచించారు. అంతేకాక ఈ మట్టి విగ్రహాలను పెట్టడం వల్ల వాటి తయారీ లో ఎటువంటి రసాయనాలను ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వంటి హానికరమైనవి లేనందువల్ల పర్యావరణానికి మనమెంతో మేలు చేసిన వారం అవుతామని, జల కాలుష్యం నుండి పశువులను, పక్షులను కాపాడిన వారమవుతామని బోధించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చైతన్య రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు లేకుండానే, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన, మండల, వ్యవసాయ శాఖ అధికారులు:



సత్తుపల్లి ఆగస్టు26, ప్రజా గొంతుక న్యూస్ :రైతులు పంటల సాగులో వర్షాకాలంలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం నేపథ్యంలో ఖమ్మంజిల్లా వేంసూరులో ఒక్క రైతు కూడా హాజరు కాలేదు.వాతావరణం పొడిగా ఉన్న సమయంలో వీసీ పెట్టాలని రైతులు కోరుతున్నారు. వేంసూరు మండల కేంద్రంలోని రైతువేదిక సమావేశమందిరంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా,మండలాధికారులతో రాష్ట్ర అధికారులు ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష చేశారు.




## శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజా గొంతుకన్యూస్/రిపోర్టర్ నూక రాందాసు సుల్తానాబాద్ హైదరాబాద్, కూకట్ పల్లి బార్ అసోసియేషన్ న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది శ్రీకాంత్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని. సంబంధిత వ్యక్తుల పై వెంటనే కేసు నమోదు చేసి చర్య తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వము వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని పకడ్బందీగా రూపొందించీ న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీకాంత రెడ్డి, ఆవుల లక్ష్మీరాజం, ఆలూరి శ్రీనివాసరావు, మాదూరి ఆంజనేయులు, నల్లవెల్లి రాజయ్య , పడాల శ్రీరాములు తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## డివిజన్ వన్ డే లీగల్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో సత్త చాటిన...

### -కాంగ్రెస్ యువ నాయకుడు పెద్దపల్లి అజయ్ కుమారుడు వెంకట్ సాగర్,



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 (ప్రజా గొంతుక):హైదరాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన క్రికెట్ వన్ డే 50 ఓవర్స్ మ్యాచ్ లో 9వ ఓవర్ లో 5 వికెట్లు తీయడం జరిగింది. అలాగే ఫస్ట్ మ్యాచ్ లో 3 వికెట్లు తీయడం జరిగింది. మ్యాచ్ గెలుపు కు ముఖ్యమైన పాత్ర పోషించి గెలుపు కారణం అయిన మల్దకల్ మండల్ పెద్దపల్లి గ్రామానికి చెందిన పి.వెంకట్ సాగర్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.టీం.సభ్యులు మరియు కోచ్ బి శ్రీనివాసులు. ఈ సందర్భం గా వెంకట్ సాగర్ కు కుటుంబ సభ్యులు ఆనందముతో సంతోషం ను వ్యక్తపరిచారు.




## చికిత తానిపర్తి కు అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/హైదరాబాద్/రిపోర్టర్ నూక రాందాసు కెనడాలో జరుగుతున్న ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత తానిపర్తికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అండర్ 21 కేటగిరీ ఫైనల్ లో కొరియాకు చెందిన పార్క్ యెరిన్‌పై విజయం సాధించి స్వర్ణం చేజిక్కించుకుని చికిత వరల్డ్ చాంపియన్‌గా నిలవడం దేశానికే గర్వకారణమని అన్నారు. ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, లక్ష్యాన్ని సాధించాలన్న చికిత సంకల్పం యువతీ యువకులకు స్ఫూర్తిదాయమని అన్నారు. ఆటుపోట్లను తట్టుకుంటూ గ్రామీణ ప్రాంతం నుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ ఆర్చరీలో రాణించిన చికిత భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. చిన్ననాటి నుంచి చికితలోని ప్రతిభను గుర్తించి అందుకు అనుగుణంగా ప్రోత్సహించిన తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.

## సోషల్ మీడియా పోస్టులపై

### జర జాగ్రత్త సుమీ..

హైకోర్టు న్యాయవాది.......
కట్టేబోయిన అనిల్
కుమార్ సూచనలు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:26

చేతిలో సెల్ ఫోన్ ఉందని బ్రెయిన్లో ఆలోచన
తట్టిందని.ఏది పడితే అది.సోషల్ మీడియా
ఫ్లాట్ ఫాం పై పోస్ట్ చేసేస్తే.మామూలుగా
ఉండదు సుమీ.జర జాగ్రత్తగా ఉండాలి.ఏదైనా
సోషల్ మీడియా వేదికగా చెప్పాలనుకుంటే..
లి పోస్ట్ చేసే ముందు ఆలోచించాలి
లి అభ్యంతరకర పోస్టులపై ఫిర్యాదులు చేస్తే..
చట్టపరంగా తప్పని చర్యలు
సోషల్ మీడియా పోస్టులపై.హైకోర్టు న్యాయవాది
కట్టేబోయిన అనిల్
కుమార్ సూచనలు
అశ్లీలఅభ్యంతర
వ్యాఖ్యలు లేకుండా
చూసుకోవాలి,బూతు మాటలతో.అశ్లీల, అసభ్య
కంటెంట్లతో కూడిన వీడియోలు.రీల్స్, ఏఐలు
ఏవైనా సరే సోషల్ మీడియా ప్లాట్ ఫాంపైకి
చేర్చేస్తే.ఎవరైనా ఫిర్యాదు చేసేస్తే.ఐటీ చట్టం..
2000 ప్రకారం.. కఠిన చర్యలు ఉంటాయని
ప్రముఖ హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్
కుమార్ చెబుతున్నారు. మైనర్ల ఫోటోలు
వీడియోలు చిత్రాలకు వాడటం,చిన్నపిల్లల అశ్లీల
చిత్రాలు వీడియోలు కలిగి ఉండటం వంటివి.
ఫాక్సో చట్టం కింద నేరాలుగా పరిగణించబడ
తాయని తెలిపారు.ఫోక్సో చట్టం ప్రకారం నేరం
రుజువైతే నాన్ బెయిలబుల్ నేరాలుగా
పరిగణిస్తారని తెలిపారు. ఇందుకు గాను కనీసం
హైకోర్టు న్యాయవాది కట్టేబోయిన అనిల్ కుమార్
ఐదు సంవత్సరాలు నుండి పది సంవత్సరాల
వరకు జైలు శిక్ష జీవిత ఖైదు కూడా పడే అవకాశం
ఉందన్నారు. ఈ చట్టం.ఆడ మగ శిశు వులు
ఇద్దరిని రక్షించడానికి ఉద్దేశించబడిందన్నారు.
చట్టాలు కఠినం..
పోస్టులు పదిలం..!
భారతీయ న్యాయ
వ్యవస్థ చట్టాలు
కఠినంగా ఉన్నాయని. ఎవరు కూడా
అశ్లీల అభ్యంతర
కర కంటెంట్లతో
కూడినజి
వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్
చేయవద్దని హైకోర్టు న్యాయవాది
కట్టెబోయిన అనిల్ కుమార్ కోరారు. అలా
పోస్ట్ చేయడం వలన బంగారం భవిష్యత్
నాశనమై.. జైలు
జీవితాలు గడపాల్సి
వస్తుందని హైకోర్ట్ న్యాయవాది కట్టేబోయిన అనిల్ కుమార్
హెచ్చరించారు.
చట్టాలజి
గురించి అవగాహన పెంచుకొని.అశ్లీలతకు
దూరంగా ఉండాలని సూచించారు.అలాగే
ఏమైనా క్రైమ్స్ జరిగితే ఆన్ లైన్ లో లాగిన్
అయి%ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అ అ
%ఫిర్యాదు చేయాలని సూచించారు.
బీఎన్ఎస్ 296(బీ) చట్టం ప్రకారం..!
ఏదైనా బహిరంగ ప్రదేశంలో.. సమీపంలో అశ్లీల పాటలు పాడడం.. ఉచ్చరించడం వంటివి చేస్తే
మూడు నెలల వరకు జైలు శిక్ష, వేయి రూపాయల వరకు జరిమానా.రెండు
విధించబడతాయన్నారు.

RNI:TGTEL/25/A1032

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

బుధవారం 27 ఆగస్టు 2025









వెంకటాపురం, ఆగస్టు 26, ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, వీరభద్రవరం, ముత్యంధార జలపాతల పర్యటకుల సందర్శన లను అటవీ శాఖ నిషేధించింది. వీరభద్రారం వద్ద అడవికి వెళ్లే మార్గాలను మూసివేసి ఫారెస్ట్ శాఖ కాపలాతో పాటు నిఘాను ఏర్పాటు చేసి సిబ్బందితో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. ప్రమాదకరమైన అడవిలో ఉన్న జలపాతాన్ని పట్టణ ప్రాంత యువకులు ఫారెస్ట్ శాఖ అధికారుల సిబ్బంది కళ్ళు కప్పి దొంగ దారిన సందర్శించడానికి వెళ్లి అడవిలో తప్పిపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ నగరానికి చెందిన అబ్రర్ హుస్సేన్ అనే యువకుడు, వీరభద్రవరం నిషేధిత ముత్యంధార జలపాతానికి సోమవారం ఒక్కడే వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కాలుజారి బండలపై పడటంతో స్వల్పంగా గాయపడ్డాడు. అప్పటికే బాగా చీకటి పడటంతో అడవిలో నుండే డయల్ 100 కు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంకటాపురం ఫారెస్ట్ డివిజనల్ అధికారి ధ్వాలియా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. వంశీకృష్ణ, ఆయా సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు సిబ్బందిని అప్రమత్తం చేశారు. తప్పిపోయిన యువకుడు అబ్రర్ హుస్సేన్ ఫోన్ లొకేషన్ ఆధారంగా చీకట్లో అడవిలో సిబ్బంది తెల్లవారులు గాలింపు చేశారు. చిట్ట చివరకు మంగళవారం వేకువజామున తప్పిపోయిన పోయిన వరంగల్ యువకుడు సురక్షితంగా వెంకటాపురం ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు తరలించారు. ప్రధమ చికిత్స నిర్వహించి యువకుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అటవీ శాఖ నిషేధించిన జలపాతాన్ని సందర్శించి తప్పిపోయిన అబ్రర్ హుస్సేన్ వరంగల్ లో డిగ్రీ పూర్తి చేసి పీజీ చదివేందుకు ప్రిపేర్ అవుతున్నట్లు సమాచారం. కాగ గత నెలలో మహితాపురం నూగురు జలపాతాన్ని వరంగల్ ప్రాంతానికి చెందినఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థులు అడవిలో తప్పిపోయి డయల్ 100కు ఇచ్చిన సమాచారంతో పోలీస్ శాఖ, అటవీ శాఖ సంయుక్తంగా అడవిలో గాలించి సురక్షితంగా కాపాడారు. సెక్షన్ ఆఫీసర్లు దేవయ్య, శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పవన్ హర్ష, పాలెం బీట్ ఆఫీసర్ శేషు, బేస్ క్యాప్ సిబ్బంది, తప్పిపోయిన వరంగల్ యువకుడిని క్షేమంగా బయటికి తీసుకు రావడం పట్ల పలువురు వారిని అభినందించారు.

# మర్రిగూడ ఎంపీడీవో హెడ్ ఆఫీస్ కు సరెండర్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ ఎంపీడీవో జెసి మున్నయ్యను హైదరాబాద్ హెడ్ ఆఫీస్ కు సరెండర్ చేయాలనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీఈఓ కు ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవోలతో పాటు జాతీయ ఉపాధి హామీ పథకం ఎంపీఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులపై కలెక్టర్ అన్ని మండలాల ఎంపీడీవో కాల్ లిఫ్ట్ సమీక్ష నిర్వహించగా మర్రిగూడ ఎంపీడీవో లిఫ్ట్ చేసి తాను హోల్డ్ లో పెట్టారు. మళ్లీ కాల్ చేయగా లిఫ్ట్ చేసి తాను లీవ్ లో ఉన్నానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో అగ్రహించిన కలెక్టర్ వన్ మంత్ శాలరీ ఆపిన నీలో మార్పు లేదని మందలించి వెంటనే హెడ్ ఆఫీస్ కు సరెండర్ చేయాలని సీఈఓ ను ఆదేశించారు. అనంతరం ఎన్ ఎఫ్ బి ఎస్ స్కీమ్ ను స్థానిక తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కంటిన్యూ చేయాలని కాన్ఫరెన్స్ లోనే ఆదేశాలు జారి చేసినట్లు విశ్వాసనీయ సమాచారం.



## జాతీయస్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో
# చౌటుప్పల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ హైదరాబాదులోని జీడిమెట్లలో టైగర్స్ కుంగ్ ఫు అకాడమీ వారి 26వ జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో అండర్ 12 స్పారింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ దినేష్ జ్ఞానేశ్వర్ కిట్టు సిల్వర్ మెడల్స్ చేతన్ హిమాన్షు కైవసం చేసుకున్నారు క్స్ పై విద్యార్థులు లెజెండర్ గ్రాండ్ మాస్టర్ వీరాచారి, గ్రాండ్ మాస్టర్ శివ కోటి టైగర్స్ కుంగ్ ఫు రాష్ట్ర కార్యదర్శి మామిడాల శ్రీనివాస్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ శివ గారి చేతుల మీదుగా మెడల్స్ స్వీకరించడం జరిగింది విద్యార్థులకు అరుదైయిన శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయి లో మెడల్ వచ్చే లాగా ప్రాక్టీస్ ఇచ్చిన కోచ్ అనిల్ ను మాస్టర్స్ అందరు అభినందించడం జరిగింది.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.20,000/- ఆర్థిక సహాయం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:26హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ రోజు మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లతో సమావేశంజరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ( నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం) కింద కుటుంబ పెద్ద (ఆధారదారు/బ్రెడ్ విన్నర్) 2017 సంవత్సరం నుండి నేటి వరకూ (26.08.2025 వరకు) కాలంలో మరణించిన కుటుంబాలకు, ప్రభుత్వం తరపున రూ.20,000/- (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సహాయంఅందజేయబడుతుందని తెలిపారు.అర్హులైన కుటుంబాలు ఈ పథకం కింద లబ్ధి పొందుటకు క్రింది పత్రాలు సమర్పించవలసి ఉంటుంది:1. దరఖాస్తు పత్రం2. రేషన్ కార్డు ప్రతులు3. మరణ ధృవీకరణ పత్రం (.2017 సంవత్సరం నుండి తరువాతి తేదీ వరకు మరణం జరిగినట్లు)4.ఆధార్ కార్డు ప్రతులు5. బ్యాంక్ పాస్‌బుక్ ప్రతులు6. పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో7. మొబైల్ నంబర్8. మరణించిన వ్యక్తి వయస్సు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు వారు మాత్రమే అర్హులు9. దరఖాస్తు చివరి తేదీ 29.08.2025 శుక్రవారం సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్‌కార్యాలయంలో సమర్పించగలరుకావున, హాలియా పట్టణంలోనీ, అర్హత కలిగిన కుటుంబాలు వెంటనే తమ దరఖాస్తులను సంబంధిత వార్డ్‌ఆఫీసర్లకు సమర్పించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ సూచించారు.అదేవిధంగా, వార్డ్ ఆఫీసర్లు అర్హులైన కుటుంబాలను గుర్తించి, అవసరమైన దరఖాస్తులు మరియు పత్రాలను సేకరించి, సంబంధిత విభాగానికి పంపించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి ఆదేశించారు.



# పేదప్రజలపై భారంగా మారిన అధిక ఆస్తిపన్ను ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్ ఆగస్టు 26 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద్ మంగళవారం కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలుసుకుని,పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను రూపంలో ఆర్థిక భారాన్ని మోపవద్దని విజ్ఞప్తి చేశారు. జంట సర్కిళ్ల పరిధిలోని ఎన్‌టిఆర్ నగర్ వంటి బస్తీలు, స్లమ్ములు, 60 గజాల గృహవాసాలు ఉన్న పేదవారు నివసించే ప్రాంతాల్లో గత మూడు సంవత్సరాల ఆస్తిపన్ను వసూళ్లు విధించిన పెనాల్టీలను రద్దు చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.ఎన్‌టిఆర్ నగర్ వంటి కాలనీల్లో ఇళ్లు చాలాకాలం క్రితమే నిర్మించబడ్డాయని, ప్రస్తుతం అక్కడ నివసిస్తున్న వారు పేద ప్రజలని ఆయన గుర్తుచేశారు. ఇలాంటి పేద ప్రజలపై అధిక ఆస్తిపన్ను మరియు పెనాల్టీల రూపంలో భారాన్ని మోపడం అన్యాయం అని స్పష్టం చేశారు.ప్రజల సమస్యలను పరిగణనలోకి తీసుకుని వెంటనే తగిన చర్యలు తీసుకుని, అధిక ఆస్తిపన్ను, పెనాల్టీలను మాఫీ చేయాలని డిప్యూటీ కమిషనర్‌లను ఎమ్మెల్యే కోరారు. ఈ సమస్యపై న్యాయం జరిగేలా జీ.హెచ్.ఎం.సి కమిషనర్ కర్ణణ్ తో ఫోన్ ద్వారా మాట్లాడి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు నరసింహ, మల్లారెడ్డి, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు కొలుకుల జగన్, విజయ్ శేఖర్ గౌడ్, మంత్రి సత్యనారాయణ, సీనియర్ నాయకులు మహమ్మద్ రఫీక్, మన్నే రాజు, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, మన్నె బాలేష్, సత్తిరెడ్డి, సిద్ధిక్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఎన్‌టిఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి పర్యావరణ పరిరక్షణకు పాటుపడండి




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో సుధా పిల్లల మరియు దంత వైద్యశాల డాక్టర్ అవ్వారి శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ అవ్వారి నీరజ దేవి సౌజన్యంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం చౌటుప్పల మున్సిపల్ ఆఫీస్ ముందర చౌటుప్పల మున్సిపల్ కమిషనర్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వందల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ద్వారా చౌటుప్పల మున్సిపాలిటీలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మట్టి వినాయకుడిని పూజించండి పర్యావరణ. పరిరక్షణకు పాటుపడండి అంటూ పిలుపునిచ్చారు. కలర్ వినాయక విగ్రహాల వల్ల చెరువుల్లో నిమజ్జనం చేసినప్పుడు ఆ కలర్స్ నీటిలో కరిగి అనేక జలచర జీవులు మరణిస్తాయని అన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ భూమిలో కరగడానికి వందల సంవత్సరాలు పడుతుందని, అదేవిధంగా భూమ్మీద జీవరాశు లకు అనేక రోగాలకు కారణ ము అవుతుందని అన్నారు. కనుక మట్టి వినాయక విగ్రహాలను పూజించి చెరువులు నిమజ్జనం చేయడం వల్ల చెరువుల్లో మట్టి సాంద్రత పెరుగుతుందని చెరువు, నీటిని, జలచరాలను కాపాడిన వాళ్ళం అవుతామని పిలుపునిచ్చారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ అధ్యక్షులు తిరందాస్ జగన్నాథ్, కార్యదర్శి ఎండి హతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పోలోజు శ్రీనివాస చారి, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, నాంపల్లి రమేష్, కొసనం రామ్ రెడ్డి, కాసుల వెంకటేశం, బొబ్బిల మురళి, కామిశెట్టి చంద్రశేఖర్, కామిశెట్టి భాస్కర్, వేముల నరసింహ, వనం రాజు, సురోజు సత్యనారాయణ చారి, చింతల ప్రభాకర్ రెడ్డి, దీప అనిల్, పోలోజు రాజు చారి, దాచేపల్లి శ్రీను, సంపూర్ణ చారి, తదితరులు పాల్గొనడం జరిగింది.



# చందన పాఠశాలలో గణేష్ చతుర్థి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ స్థానిక చందనా పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా గణేష్ చతుర్థి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రంగురంగుల, రకరకాల పర్యావరణ సహిత వినాయక ప్రతిమలను తయారు చేసుకొని వచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి అవ్వరు రామేశ్వరి గారు మాట్లాడుతూ పండుగ వెనుక అంతరార్థాన్ని పండుగ యొక్క ప్రాశస్త్యాన్ని వివరించారు. సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా ప్రతి పండుగను కుల మతాలకు అతీతంగా నిర్వహిస్తామని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని,మన వంతుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయకులు వాడొద్దని, ఆ విగ్రహాలు నీటిలో కరగవు దానివల్ల చెరువులు, బావులలోని నీరు కలుషితమవుతాయి కాబట్టి మట్టి వినాయకులని పూజించాలని విద్యార్థుల చేత ఈ సందేశాన్ని పలువురికి తెలియజేయాలని కోరారు. పిల్లలు గణపతి మండపాలు ఏర్పాటు చేసి గణపతిని ప్రతిష్టించడం ద్వారా కార్యక్రమం నిర్వహించే శక్తి సామర్థ్యాలు తెలుసుకుంటారని, కార్యాచరణ మెలకువలు తెలుసుకుంటారని, వాడలో అందరూ కలిసిమెలిసి బాధ్యతను పంచుకోవడం పెంపొందుతుందని తెలియజేశారు. పర్యావరణ సహితంగా పండుగలను జరుపుకోవాలని ప్లాస్టిక్ నిషేధించాలని తెలియజేశారు. తర్వాత ఈ కార్యక్రమంలో అందంగా ప్రతిమలు తయారుచేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే స్వప్న,పద్మ, అర్చన, జీ సప్న, జగదీశ్వరి, కవిత,లావణ్య, దీప తేజ, ఉష,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



### గణేష్ మండపాల నిర్వాహకులకు
# పోలీసుల సూచనలు




వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ మండపాల దగ్గర భక్తుల భద్రత కోసం ప్రతి మండప నిర్వాహకులు ఎలక్ట్రిషన్ తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు అలాగే విద్యుత్ తీగల క్రింద లేదా ట్రాన్స్ఫార్మర్ దగ్గర మండపాలు ఏర్పాటు చేయొద్దని కోరారులైసెన్స్ కలిగిన ఎలక్ట్రిషన్ ద్వారానే వైరింగ్ ఏర్పాటు చేయాలి వైర్లలో ఎలాంటి జాయింట్ లేకుండా అమర్చాలని ఆయన సూచించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్త తీసుకోవాలని కోరారు



### అనుముల ఎంపీడీఓ కార్యాలయానికి జిల్లా
# పంచాయతీ అధికారి రాక



నల్లగొండ జిల్లా ప్రతినిధి /షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు26హలియా మున్సిపాలిటీ నుండి విడివడిన ఇబ్రహీంపేట గ్రామపంచాయతీ కి మున్సిపాలిటీ నుండి రావాల్సిన ఆస్తులు, సిబ్బంది, రికార్డ్స్ తదితరాలుగురించి జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో ) వెంకయ్య అనుముల ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ రామదుర్గ రెడ్డి, ఎంపీడీఓ సుజాత, ఎంపీవో ఘనపురం నిరంజన్, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు. సిడిఎంఏ,పి ఆర్ కమిషనర్ ల నుండి అధికారిక పత్రాలు వచ్చేదాక గ్రామాన్ని మున్సిపాలిటీ పర్యవేక్షణ చేయాలనీ డీపీవో సూచించడం జరిగింది. తధనంతరం ఇబ్రహీంపేట గ్రామానికి వెళ్లి గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించడం జరిగింది.



### విద్య వ్యవస్థ ను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
### ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి. రాజశేఖర్ .

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/రిపోర్టర్ నూక రాందాసు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తుంది. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు ప్రైవేటు ,ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ వాటిని కళాశాలలు ఇవ్వకుండా విద్యార్థులకు ఇబ్బందుల గురి చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు 8300 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ తో పెండింగు లో పెట్టుకొని మరో ఎన్నికలకు సిద్ధమవుతున్నారని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎన్నికల సమయంలో విద్యార్థులు గుర్తుకొస్తారు కానీ అధికారం వచ్చినాక విద్యార్థులు గుర్తురారని ఆరోపించారు. ప్రభుత్వము ఇకనైనా విద్య రంగ సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్ లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు. హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ నిర్లక్ష్యం చేస్తే మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని తెలిపి స్కాలర్షిప్ మీరిచ్చే భిక్ష కాదు అది మా హక్కు అని అదే విడుదల చేయకపోతే మీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు .విద్యార్థి జీవితాలతో చెలగాటమాడితే బాగుండదని దృష్టిలో పెట్టుకుంటే మంచిదని తెలిపారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు విడుదల చేయకపోతే ఎక్కడికక్కడ మీ రాజకీయ నాయకులను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు అరవింద్, విగ్నేష్, అభి, దేవా, పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 26 :మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతన్ పల్లి గ్రామానికి చెందిన ఆకుల పెద్ద వెంకటేష్ గారి అత్తమ్మ ఆకుల సక్కుబాయి మంగళవారం మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న మండల ఫ్యాక్స్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి వారి కుటుంబానికి తన సొంత నిధులనుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆకుల నరేందర్, ఆకుల శ్రీకాంత్, ఆకుల రాజు, ఎర్రబోయిన గోపాల్, రావెల్లి యాదగిరి, చెల్లి సత్తి, ఆకుల గణేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# రైతులకు తప్పని యూరియా తిప్పలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26 : మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు మంగళవారం తెల్లవారుజాము నుండి రైతులు, మహిళలు యూరియా కోసం, పెద్ద సంఖ్యలో చేరుకొని బారులు తీరారు. యూరియా రాదని తెలుసుకున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు ఉన్న తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై కేటాయించి రాస్తారోకో నిర్వహించారు. సుమారుగా గంటపాటు నిర్వహించిన రస్తారోకోతో వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పిన వినకపోవడంతో స్థానిక ఎస్సై మధుకర్ రెడ్డి చేరుకొని అధికారులతో మాట్లాడి బుధవారం యూరియా వస్తుందని రైతులకు తెలపడంతో రైతుల రాస్తారోకాను విరమించారు. ఈ సందర్భంగా రైతులు మహిళా రైతులు మాట్లాడుతూ వేసిన పంటకు సమయానికి యూరియా సకాలంలో పంటకు వెయ్యకపోతే దిగుబడితో పాటు పంట నష్టం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులన్నీ వదులుకొని యూరియా కోసం గంటలకు కొద్ది సమయం కేటాయించి క్యూలైన్లో నిలబడి మేము పడే బాధ ప్రభుత్వ అధికారులకు కనబడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి యూరియా రైతులకు సరిపడే విధంగా సప్లై చేయాలని రైతులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న యూరియా కోసం మరింత ఉద్యమం తీవ్రతం చేస్తామని తెలిపారు.




# విద్యారంగంలో అలసత్వం వద్దు – అధికారుల సమీక్ష

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 26 / :భద్రాద్రి కొత్తగూడెం ప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలని, ఈ విషయంలో ఎలాంటి అలసత్వం చూపకూడదని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు మెరుగుపరచడానికి ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) ను తప్పనిసరిగా వాడాలని ఆదేశించారు. ఈ మేరకు, కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, యూనిఫాంలు, సైన్స్ ల్యాబ్ పరికరాల సరఫరా, వినియోగంపై ప్రధానోపాధ్యాయుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, ఎఫ్ఆర్ఎస్ నమోదు, లైబ్రరీ పుస్తకాల వినియోగం, మధ్యాహ్న భోజన పథకం అమలు, మెనూ నిర్వహణ వంటి అంశాలపై కూడా ఆయన పూర్తిస్థాయిలో సమీక్షించారు. విద్యా రంగంలో చిత్తశుద్ధితో పనిచేయాలని, విద్యార్థుల సంక్షేమానికి అందరూ కృషి చేయాలని డాక్టర్ ప్రభు దయాల్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలు, డీఆర్పీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుల పంపిణీ.

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 26: మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి మట్టి వినాయకుల ప్రతిమలను గ్రామ ప్రజలకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సుమారుగా 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి గ్రామస్తులకు అందించడానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం, పాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను ప్రతిమలను వాడం వల్ల చెరువులో నిమజ్జనం చేయడంతో చెరువులో ఉండే చాపలు, నీరు కలుషితమై, అనేక వ్యాధులకు దారి తీస్తాయని, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకుని పూజించే మొదటి పూజ్యుడైన వినాయకుని ఆశీస్సులు మన అందరి పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మట్టి వినాయకుల ప్రతిమలను పంచునటువంటి శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా గారిని శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక, దేవచింతన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీనివాస్ గుప్తా ముందుంటారని వారు అన్నారు. భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని శ్రీనివాస్ గుప్తాను అభినందించడం జరిగింది. అలాగే శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంతి గ్రామంలోని ప్రధాన రహదారిని బాగు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. రోడ్డు విషయంపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు బాగు చేయిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గౌరై వెంకటరెడ్డి, దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయక్, వంజరి రాహుల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అమ్మ భరోసా కార్యక్రమం

వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని సంగె%శీ% వర్కట్. పల్లి గ్రామాలలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో స్పెషల్ అధికారిగా అమ్మ భరోసా కార్యక్రమం లో భాగంగా వలిగొండ ఎంపీడీవో జలంధర్ రెడ్డి పాల్గొన్నారు ఎంపీడీవో జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలు తప్పనిసరిగా ప్రభుత్వ దావకానాలలో డెలివరి చేయించుకోవాలన్నారు గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు సూచించారు కార్యక్రమంలో డాక్టర్ జ్యోతి వెంకట్ రమణ హెచ్ ఈ ఓ పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు




# మట్టి వినాయకుల పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ సుల్తానాబాద్/రిపోర్టర్ నూక రాందాసు వినాయక చవితి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలోమట్టి వినాయక విగ్రాహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ టి.రమేష్ మాట్లాడుతూ, మట్టి గణపతిని పూజించడం వలన పర్యావరణాన్ని పరిరక్షించడమే కాకుండా, పంచభూతాల ఆరాధన, ప్రకృతితో అనుబంధం, మానసిక ప్రశాంతత వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. మట్టి విగ్రహం పర్యావరణహితమైనది, రంగులు, రసాయనాలు లేనిది, నీటిలో సహజంగా కరిగిపోతుంది, కావున నీటి వనరులకు హాని కలిగించదు. ఇది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని నివారిస్తుంది. కావున పట్టణ ప్రజలు మట్టి విగ్రహాలనే ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.రమేష్, మునిసిపల్ మేనేజర్ అలీమొద్దీన్ , ఏ ఈ రాజ్ కుమార్ ,మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 27 ఆగస్టు 2025

# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధుల కేటాయించాలి



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ,గట్టుప్పల్) ఆగస్టు 26, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.మంగళవారం గట్టుప్పల మండల పరిధిలోని తేరటు పల్లి గ్రామ సమస్యలపై గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కి మెమోరడం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఆయన అన్నారు. మార్కండేయ కాలనీలో సీసీ రోడ్లు, మురికి కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తేరటుపల్లి, షేరిగూడెం, వెల్మకన్నె ఈ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మించాలని, చండూరు ప్రధాన రహదారి రోడ్డు నుండి స్కూల్ వరకు మురికి కాల్వ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయే తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారం చేయడంలేదని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా యూరియా కోసం కావాలని గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని అవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం నామాపురం, అంతంపేట గ్రామాల పంచాయతీ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాసులు, పగిళ్ల శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం, కట్ట యాదగిరి, వల్లూరి జంగయ్య, జోగు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/రిపోర్టర్ నూక రాందాసు ప్రజల మన్ననలు పొందే లాగా జవాబుదారి తనంతో ప్రజలు, బాధితులు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ మంగళవారం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సిబ్బందితో మాట్లాడి సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఏవిదంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తనిఖీ లలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు.ఈ తనిఖీల్లో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ ,బసంత్ నగర్ ఎస్.ఐ స్వామి పాల్గోన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం. పర్యావరణాన్ని రక్షిద్దాం.



ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద పెద్దపల్లి మునిపాలిటీ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర నవరాత్రుల సందర్భంగా మట్టి గణపతులు మున్సిపల్ కమిషనర్ స్థానిక నాయకులతో కలిసి ప్రజలకు పంపిణీ చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,విఘ్నేశ్వర నవరాత్రులలో మట్టి గణపతిని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడం సంతోషకరమని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో జరుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అందరికీ వివరించారు. పెద్దపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రతిష్టాత్మకంగా చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలి కోరారు. అభివృద్ధి విషయంలో రాజి పడేది లేదని తెలిపారు. గణపతి నవరాత్రుల విషయంలో ఎలాంటి అవాంఛ సంఘటనలు , అల్లర్లు లేకుండా శాంతి యుతంగా అందరూ నవరాత్రులు జరుపుకోవాలని ప్రజలను కోరారు.అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు జెండా చౌరస్తా నుండి చిరు వ్యాపారులను కలుస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకుంటూ సుభాష్ చౌరస్తా వరకు కలియ తిరిగారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మున్సిపల్ ఎ.ఈ, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, పట్టణ ఆర్. పి లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షైన్ హై స్కూల్ లో వినాయక చవితి సంబరాలు



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు షైన్ హై స్కూల్ లో వినాయక చవితి సంబరాలు ఘనంగా జరిపారు.చిన్నారులు కూరగాయలు పండ్లు పప్పులు మట్టి పసుపు పిండి చెక్క తోటి అనేక రకాల బుజ్జి గణపతుల్ని తయారు చేసారు..ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ వినాయక చవితి గొప్పతనాన్ని వివరిస్తూ చిన్నారులను అభినందించారు అలాగే పిల్లల్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి “దామెర రామలక్ష్మణ ట్రేడర్స్” ఆపన్న హస్తం.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:26:: మద్దూరు న్యూస్:: సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, రేబర్తి గ్రామానికి చెందిన, పద్మశాలి సంఘ సభ్యుడు, వట్టిపల్లి సిద్దులు, అనారోగ్య కారణంతో మంగళవారం నాడు ఉదయం మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు, ఇట్టి విషయం తెలుసుకున్న “దామెర రామలక్ష్మణ ట్రేడర్స్”, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 5000 (ఐదు వేల రూపాయలను) ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. మరియు కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పుల్లూరి రాజు, రఘునందన్, ఒగ్గు రవి, మహేష్, ప్రవీణ్, గుల్ల రాజు, అవధూత రవీందర్. తదితరులు పాల్గొన్నారు.



# అశోక్ సాదుల ని సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 26 :భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు గారు అశోక్ సాదుల ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నాకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు గారికి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారికి మరియు మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గార్లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీజేపీ నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రాజేందర్, శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శిలు భిక్షపతి, సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్ బీజేపీ నాయకులు నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోపోల్లు లో మట్టి గణపతి విగ్రహాల పంపిణీ...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడ్..గుర్రంపోడ్ మండలం కొప్పోల్ గ్రామంలోని రామాలయంలో కస్తూరి ఫౌండేషన్ వారి సౌజన్యంతో మంగళవారం చేపట్టిన మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎస్సై పసుపులేటి మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని,అందుకు ఇంటింటా మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం జరిగినది..



కామారెడ్డి. ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం జరిగినది..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి 9వ వార్షికోత్సవమును పురస్కరించుకొని ఈరోజు తేదీ. 26.08.2025 మంగళవారం రోజున జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు కార్యాలయ ఉద్యోగులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతుల పంపిణీ చేయడం జరుగును..అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని మరియు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి లను పూజించడం మంచి సాంప్రదాయమని.. అదేవిధంగా జిల్లా ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది..ఇట్టి కార్యక్రమంలో..కామారెడ్డి జిల్లా టీజీజాక్ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..కామారెడ్డి జిల్లా టీజీజాక్ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్షులు దేవేందర్..టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు మరియు వారి కార్యవర్గ సభ్యులు..టీజీఓస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు..వివిధ శాఖల అధికారులు అధికారులు..కామారెడ్డి జిల్లా %ు=జుూూ% కార్యవర్గ సభ్యులు..జిల్లా క్లాస్ ఫోర్ సంగం కార్యవర్గ సభ్యులు..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు..మరియు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పాల్గొన్నారు..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి 9వ వార్షికోత్సవమును పురస్కరించుకొని ఈరోజు తేదీ. 26.08.2025 మంగళవారం రోజున జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు కార్యాలయ ఉద్యోగులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతుల పంపిణీ చేయడం జరుగును..అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని మరియు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణహితమైన మట్టి గణపతి లను పూజించడం మంచి సాంప్రదాయమని.. అదేవిధంగా జిల్లా ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది..ఇట్టి కార్యక్రమంలో..కామారెడ్డి జిల్లా టీజీజాక్ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..కామారెడ్డి జిల్లా టీజీజాక్ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్షులు దేవేందర్..టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు మరియు వారి కార్యవర్గ సభ్యులు..టీజీఓస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులు..వివిధ శాఖల అధికారులు అధికారులు..కామారెడ్డి జిల్లా %ు=జుూూ% కార్యవర్గ సభ్యులు..జిల్లా క్లాస్ ఫోర్ సంగం కార్యవర్గ సభ్యులు..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు..మరియు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పాల్గొన్నారు..



## సర్వీస్ రోడ్లను పూర్తిచేయాలని

### ఆర్డీఓ కు వినతి అందజేసిన సిపిఎం పార్టీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ హైవేను ఫ్లై ఓవర్ చేపట్టడానికి ప్రభుత్వం ఆరు నెలల క్రితం పనులు ప్రారంభించి అసంపూర్తిగా, నాణ్యత లోపం గా, సర్వీస్ రోడ్లను, డ్రైనేజీలను, నిర్మిస్తున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల ఆర్డిఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఫ్లై ఓవర్ రోడ్డు నిర్మాణం పేరుతో చౌటుప్పల మున్సిపాలిటీ రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్లను, డ్రైనేజీలను తొలగించి అలాగే వదిలిపెట్టి వెళ్లడం ద్వారా డ్రైనేజీ రోడ్డు వెంట వెళ్లడంతో దుర్గంధం, దుమ్ము, ధూళితో ప్రజలు, పాదాచార్యులు, ఇబ్బంది కి గురవుతున్నారు. సర్వీస్ రోడ్లు అసంపూర్తిగా ఉండడంతో వర్షాకాలం వల్ల నీటితో నిండి గుంతలుగా మారి వాహనదారులు పడి ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు చర్య తీసుకుని ఫ్లైఓవర్ రోడ్డు గాని, సర్వీస్ రోడ్లను, డ్రైనేజీలను, త్వరగా వేసి చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజల ప్రాణాలను కాపాడవలసిందిగా కోరుతూ ఆర్డిఓ గారికి సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ తరఫున వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి, గోశిక కరుణాకర్, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బండారు నరసింహ,బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల శ్రీనివాస్, తూర్పునూరి మల్లేశం, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పిసాటి శంకర్ రెడ్డి, బోయ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



## పర్యావరణ సహితంగా వినాయక పండుగ జరుపుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ స్కూల్లో ఈరోజు ముందస్తుగా వినాయక చవితి సంబరాలు ఘనంగా చేశారు.స్కూల్ విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చొని వినాయకుని ప్రతిరూపం ప్రదర్శించారు స్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిష్టించి పూజలు ఘనంగా చేశారు డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ విద్యార్థులకు వినాయక పండుగ గురించి వివరించారు. వినాయకుని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారుచేసిన విగ్రహాలను వాడొద్దని మట్టితో తయారుచేసిన వినాయకులని ప్రతిష్టించి పూజించాలని అన్నారు మరియు వినాయక పండుగ ప్రకృతితో మమేకమైందని వినాయక పత్రిలో వివిధ రకాలైన మొక్కలను వాడతారని అన్నారు పర్యావరణ సహితంగా వినాయక పండుగ జరుపుకోవాలని ప్లాస్టిక్ ను నిషేధించి జ్యూట్ బ్యాగులని వాడాలని పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయులు అనూష చందన జ్యోతి రత్న భార్గవి సింధు శిరీష అనసూయ లావణ్య మాలిక్ తదితరులు పాల్గొన్నారు



## వినాయక చవితి సందడి

ప్రజా గొంతుక న్యూస్ ,ఆగస్ట్ 27/భద్రాద్రి కొత్తగూడెం: జరగబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా కొత్తగూడెం పట్టణం సందడిగా మారింది. పండుగ వాతావరణం నెలకొనగా, అన్ని ప్రాంతాల్లో వివిధ రకాల వినాయక విగ్రహాలు అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయి.పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, రోడ్డు పక్కన ప్లాస్టిక్ షీట్ల కింద చిన్నవి, పెద్దవి, వివిధ రంగుల విగ్రహాలు కనువిందు చేస్తున్నాయి. ఈసారి చాలా చోట్ల మట్టి విగ్రహాలకు డిమాండ్ పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ప్రజలు పర్యావరణ పరిరక్షణ పట్ల చూపుతున్న శ్రద్ధ దీనికి కారణం కావచ్చు. ఒకపక్క మట్టి విగ్రహాలు, మరోపక్క ఆకర్షణీయమైన రంగులతో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు కూడా పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి.వ్యాపారులు తమ అమ్మకాలతో బిజీగా ఉన్నారు. పిల్లలు, పెద్దలు తమకు నచ్చిన గణేషుడి విగ్రహాన్ని ఎంచుకోవడానికి దుకాణాల వద్ద బారులు తీరారు. ఈ సందడి వాతావరణం పండుగ ఆనందాన్ని మరింత పెంచుతోంది.ఈ సందర్భంగా, ప్రజలు పర్యావరణహిత పండుగను జరుపుకోవాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులతో కూడిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నదులు, చెరువులు కలుషితమవుతాయి. కాబట్టి, మట్టి విగ్రహాలను పూజించి, పర్యావరణాన్ని కాపాడుకోవాలని వారు సందేశమిచ్చారు. ఈ వినాయక చవితి అందరికీ ఆనందంతో పాటు పర్యావరణ స్పృహను కూడా తీసుకొస్తుందని ఆశిద్దాం.



## పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగాబినవేణి పర్శరాములు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో కేటీఆర్ సేన విస్తరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రూపు నారాయణపేట గ్రామానికి చెందిన బినవేణి పర్శరాములను కేటీఆర్ సేన పెద్దపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా నియమించారు.ఈ నియామక పత్రాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ,, కేటీఆర్ సేనను గ్రామ గ్రామాన విస్తరింపజేస్తామని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీల వైఫల్యాన్ని ఎండగడుతూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.మరోసారి రాష్ట్రంలో కే.సి.ఆర్. ని ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యమని ఆయన చెప్పారు.ఈ నియామకంతో పెద్దపల్లి నియోజకవర్గంలో కేటీఆర్ సేన మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.రవి మాట్లాడుతూ,, ఈ అవకాశాన్ని ఇచ్చిన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగాని మనోహర్ కు ధన్యవాదాలు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ సేన అహర్నిశలు పని చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, అంజన్ రెడ్డి, గడ్డం అజయ్, వినయ్ గౌడ్, రాజు తదితరులు హాజరయ్యారు.



## మట్టి గణనాథుల ఉచిత పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక ఓం చౌరస్తాలో మట్టి గణనాథుల ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రముఖ విద్యావేత్త సాదె రాజు, ఏకాదశి పారాయణ సమితి కన్వీనర్ కొత్త విజయ్ కుమార్ చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు మండికారి బాలాజీ, అధ్యక్షులు రాజపుత్ర సునీతాబాయి మాట్లాడుతూ “ప్రతి ఏటా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణనాథులను సమాజానికి అందిస్తున్నాము” అని తెలిపారు.అతిథులు రాజు, విజయ్ కుమార్ మాట్లాడుతూ “గణపతి కేవలం వినాయకుడే కాక, ప్రకృతి ప్రతిరూపం కూడా. అందువల్ల ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి కోశాధికారి ఓబులశెట్టి హేమలత, ఉపాధ్యక్షులు శివ్వా కృష్ణవేణి, గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, శ్రీ భ్రమరాంబిక దేవాలయ కోశాధికారి కేతేపల్లి వెంకటేష్, మిత్రమండలి ఉపాధ్యక్షుడు మేడిశెట్టి రమేష్, గోబ్బురు శ్రీనివాసులు, ఆకుతోట కాశీలింగం, నీల శ్రీనివాసులు, సీత, లక్ష్మీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వినాయకచవితిఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ వినాయక చవితి సందర్భంగా గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో మట్టి వినాయకుల విగ్రహాల తయారీ మరియు వినియోగం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులే బంక మట్టిని తీసుకొచ్చి వినాయకుల ప్రతిమలను తయారు చేశారు. ఆ వినాయక విగ్రహాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.విద్యాబుద్ధుల సిద్ధించి తమ అన్ని కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలని గణేషున్ని వేడుకున్నారు.చిన్నారి విద్యార్థిని విద్యార్థులు శివ పార్వతుల, మరియు విగ్నేశ్వర, కుమార స్వాముల వేషధారణలో విచ్చేసి పాఠశాల ప్రాంగణంలో వినాయక జన్మ వృత్తాంతం నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమానికి పాఠశాల చైర్పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి హాజరై అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మట్టి వినాయకుల విగ్రహాలు అందరికీ అందజేశారు.



## అభివృద్ధి దిశగా ఓదెల మల్లన్న ఆలయం మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి గొంగడితో ఘన సన్మానం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపెల్లి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం లో సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావుకి గొంగడి కప్పి ఘన సన్మానం చేశారు. కాంగ్రెస్ నాయకులు, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు, పలు కుల సంఘాల నాయకులు, మీడియా మిత్రుల సంఘటిత సమక్షంలో ఆలయ అభివృద్ధికి భారీ నిధులు కేటాయిస్తామని, ఆలయ భూములను కాపాడతామని మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.మండల ప్రజలు ఈ ఘన కార్యక్రమానికి ఘనంగా స్పందించి, గొంగడితో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 27 ఆగస్టు 2025

# మట్టితో తయారు చేసిన గణపతులను పూజించాలి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ కొయ్యలగూడెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ను వాడకుండా పర్యావరణం దెబ్బతినకుండా కాపాడాలని ఉద్దేశంతో పాఠశాలలోని ఆరవ తరగతి నుంచి పదవ తరగతి



విద్యార్థిని విద్యార్థులు మట్టితో గణపతులను తయారు చేశారు విద్యార్థులుతయారు చేసిన గణపతులను ప్రజలకు అందించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రజలంతా మట్టితో తయారుచేసిన గణపతులను మాత్రమే పూజించాలని పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను ఉపయోగించకుండా మట్టితో తయారుచేసిన గణపతులని ప్రజలందరూ ఉపయోగించి పర్యావరణ కాపాడాలని సూచించారు విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాలువాడి దుర్గయ్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం..

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు.. జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గుర్రంపోడు తహసీల్దార్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు దారిద్ర రేఖకు దిగువన ఉండి18నుండి 59 ఏళ్ల మధ్య వయసున్న కుట్టుంబ పెద్దలో పురుషుడు లేదా మహిళ సహజ



మరణం లేదా ప్రమాదవ శాత్తు మరణించింట్లయితే ఆ కుటుంబానికి తక్షణమే రూ 20,000నగదు ఆర్థిక సాయంస్థానిక తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు మరణించిన వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రం ఆధార కార్డు రేషన్ కార్డు వ్యక్తిగత గుర్తింపు పత్రం ఆధార్ లింకు చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా పాస్ ఫోటో సైజు ఫోటోలు దరఖాస్తుకు జత చేసి ఇవ్వాలని వివరించారు

# దుర్ఘటనలో ఆటో డ్రైవర్ మృతి

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 26/ భద్రాద్రి కొత్తగూడెం: మంగళవారం రాత్రి అంబేద్కర్ నగర్ గ్రామం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మంగళగిరి శేషగిరిరావు (38) మృతి చెందాడు. ఇతను తన ఆటోను రోడ్డు పక్కన నిలిపి శుభ్రం చేస్తుండగా, సత్తుపల్లి వైపు నుంచి వేగంగా వచ్చిన బొగ్గు లోడు టిప్పర్ లారీ (నెం. టీఎస్ 04 యుసి 3573) ఢీకొంది. ఈ ప్రమాదంలో శేషగిరిరావు తలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ బుధవారం ఉదయం 7 గంటలకు శేషగిరిరావు మరణించాడు.మృతుడి భార్య చందన ఫిర్యాదు మేరకు కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. టూ



టౌన్ సీఐ ప్రతాప్ ఆధ్వర్యంలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, అనంతరం అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ప్రస్తుతం ఈ కేసుపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ కొప్పుల శ్రీకాంత్ నిర్లక్ష్యంగా, అతివేగంగా నడపడమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# వినాయక మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి.

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు26// వినాయక మండపాల వద్ద విద్యుత్ సరఫరా విషయంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని హత్నూర తహసిల్దార్ ఫర్వీన్ షేక్అన్నారు. మంగళవారం హత్నూర రైతు వేదికలో గణేష్ ఉత్సవాల నేపథ్యం లో పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది కీ సమన్వయ సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద నిర్వాహకులు విద్యుత్ మరియు తదితర విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వినాయక నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద లైటింగ్. లోతట్టు ప్రాంతాల్లో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు, గ్రామపంచాయతీ సెక్రెటరీలు. ఐకెపి సిబ్బంది ప్రతిరోజు వినాయక మండపాల వద్ద వెళ్లి పర్యవేక్షణ చేయాలని అన్నారు.. ఈ సమావేశంలో , హత్నూర ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ఎపిఎం రాజశేఖర్.ఎంపిడిఓ శంకర్.మరియు ఎంపిఓ యూసుఫ్ తో పాటు పలువురు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు సైబర్ నేరాలు, అర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి -ఎస్సై రాజేష్ రెడ్డి.









వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 26 ఆగస్టు 2025. వరంగల్ రూరల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలోని స్థానిక రైతు వేదికలో శ్రీ ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు సైబర్ నేరాలు అలాగే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై రాజేష్ రెడ్డి మాట్లాడుతూ , ఇప్పుడున్న ప్రస్తుత కాలంలో ప్రతిఒక్కరు చాలా జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని, యువకులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ళ వలలో పడి భారీ మొత్తంలో డబ్బులు నష్టపోతున్నరని, మోసపూరితమైన ఆప్ లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమ క్రమగా తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కాగేస్తున్నారని . ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ లు లాంటివి కూడా ఎక్కువ జరిగాయని, తమ కుటుంబ సభ్యులలొ ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికిపోయాడు అని, కాబట్టి వెంటనే ఎక్కువమొత్తంలో మాకు డబ్బులు పంపిస్తేనే వదిలేస్తమని, భయభ్రాంతులకు గురిచేస్తే నేరుగా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమని తాము కాపాడుకోవచ్చుని, రకరకాల ఆప్ లలో గేమ్స్ ఆడి డబ్బులు పోయిన అనంతరం బయంతో, అవమానంతో ఎవరికి చెప్పుకోలేక ఎదురైన సమస్యను పరిష్కరించుకోలేక ఆత్మహత్య చేసుకొని తమ నిండు ప్రాణాలను బలి తీసుకుంటున్నారని, కాబట్టి ప్రతిఒక్కరు అన్ని విషయాల్లో జాగ్రత్తగ ఉండాలని, సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్ ని గుర్తుపెట్టుకోవాలని, డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం అంతే ముఖ్యమని, బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చని చాలా చక్కగా వివరించారు. అనంతరం వరంగల్ జిల్లా ఎఫ్.ఎల్.సి. కో'ఆర్డినేటర్ భాస్కరచారి మాట్లాడుతూ , అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన, పి. ఎం. ఇ. జి. పి, ఎన్. బి. ఎఫ్. సి, ఫిక్సిడ్ /టర్మ్, డిపాసిట్ అకౌంట్స్, రిక్యూరింగ్ డిపాజిట్ అకౌంట్, కరెంట్ అకౌంట్స్, బి. ఎస్.బి.డి, టాక్స్ లిబిలిటీ ఆఫ్ ఎఫ్టి /ఆర్డి అకౌంట్స్, అకౌంట్ ఓపెనింగ్ అండ్ హౌ టూ డూ ట్రాన్సక్షన్స్, కే. వై. సి, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఇ-వాల్లేట్స్, యూ. పి. ఐ/ యూ. ఎస్. ఎస్. డి,/ఎ. ఇ. పి. ఎస్, లాకర్ ఫెసిలిటీ, లోన్ ఫెసిలిటీ, గవర్నమెంట్ స్కిమ్స్,సబ్సిడీ, గ్రీవెన్సీ రిడ్రస్స, ఆర్. బి - ఐ. ఒ. ఎస్, 2021, పేమెంట్స్ అండ్ సెటిల్మెంట్స్ ఇన్ ఇండియా, ఎన్. ఇ. ఎఫ్. టి, ఆర్. టి. జి. ఎస్, ఐ. ఎం. పి. ఎస్, బి. బి. పి. ఎస్, ఎన్.ఇ. టి. సి ఫాస్ట్ టాగ్ పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం. తిలక్, ఏ.ఇ.ఓ. శశి కుమార్, పోలీస్ అధికారులు రామ కృష్ణ, యాకయ్య, క్రాంతి , సాయి కృష్ణ, స్వయం సహాయక సంఘం కమ్యూనిటీ కోఆర్డినేటర్ శ్రీలత, సంస్థ ఫీల్డ్ కో'ఆర్డినేటర్ ఈదునూరి రమేష్, మరియు సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, కళాకారులు రాజేందర్, లక్ష్మణ్ స్థానిక స్వయం సహాయక సంఘాల వి. ఓ. అధ్యక్షులు భాగ్య లక్ష్మీ, పరికి నాగమణి, రహిమున్నిస బేగం, సి.ఏ.లు శ్యామ్, శరత్ బాబు, మంజుల తో పాటు మహిళలు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓదెల మండల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం మండల విద్యాధికారి వై. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, ప్రధానంగా పాఠశాలల



పనితీరు,ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు పరిశీలన,ఫ్లన్ పాఠశాల స్థాయి గోల్ సెట్టింగ్స్, పాఠ్య బోధన, తరగతి నిర్వహణపై చర్చ, విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించడం అంశంగా పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ సమగ్రంగా అందించడం పై దృష్టి సాధించాలని ఆన్-గోయింగ్ ఆక్టివిటీస్ నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మార్క్ సిబ్బంది, సిఆర్పిఎస్ సమావేశంలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

నందుల చెలక గ్రామంలో విషాద ఛాయలు....ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్ముగూడెం:విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం అర్ధరాత్రి చర్ల మండలంలో చోటు చేసుకుంది.కుటుంబ సభ్యులు కథనం మేరకు దుమ్ముగూడెం మండల నందుల చెలక గ్రామానికి చెందిన సోయం వీరాస్వామి (30) చర్ల మండలం ఆర్ కొత్తగూడెం కేంద్రంగా ఫెర్టిలైజర్ షాపు నిర్వహిస్తూ (అత్తగారి ఊరు)కుర్నపల్లి గ్రామంలో వ్యవసాయం చేస్తున్నాడు. వ్యవసాయ పనుల్లో భాగంగా సోమవారం పొలానికి వెళ్లిన వీరాస్వామి తను సాగు చేస్తున్న వరిపొలాని మందు



చల్లి.మిగిలిన మందును దాచి పెట్టే క్రమంలో విద్యుత్ షాక్ కు గురయ్యాడు.పక్కన వేరే పొలానికి కరెంట్ లైన్ తీసుకున్న వ్యక్తి ఫెన్సింగ్ తీగలపై కరెంట్ లైన్ వదిలెయ్యడంతో ప్రమాదవశాత్తు వీరాస్వామి ఆ ఫెన్సింగ్ కంచెకు తగిలి విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిసింది.వీరాస్వామి మృతితో నందులచలక గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.అందరితో కలిసిమెలిసి ఉండే వీరాస్వామి మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు...





# రోజువారీ సమస్యల పరిష్కార దిశగా బోధన ఉండాలి తాసిల్దార్ సదానందం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉపాధ్యాయుల టీచింగ్%-%లెర్నింగ్ మెటీరియల్ (%టిఎల్%) మేళా ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ మేళాను మండల తాసిల్దార్ సదానందం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు."బోధన విద్యార్థుల జీవితానికి ఉపయోగపడాలి"ఈ సందర్భంగా తాసిల్దార్ సదానందం మాట్లాడుతూ, "ఉపాధ్యాయులు పాఠాలను కేవలం పుస్తకాలకే పరిమితం చేయకుండా, విద్యార్థులు రోజువారీ జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తోడ్పడే విధంగా బోధించాలి. అలా చేస్తేనే విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారు" అన్నారు.26 పాఠశాలల నుండి కృత్యాల ప్రదర్శన ధర్మసాగర్ మండలంలోని 26 పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం వంటి విషయాలలో తాము రూపొందించిన బోధన%-%అభ్యాస కృత్యాలను ప్రదర్శించారు. ఉపాధ్యాయుల సృజనాత్మకతకు తగిన గుర్తింపు లభించింది.ప్రతిభావంతుల ఎంపికఈ కృత్యాలను డైట్ విశ్రాంత అధ్యాపకులు సోమయ్య, సీనియర్ ఉపాధ్యాయులు రమాదేవి, సుమన్లు మూల్యాంకనం చేశారు. వీరిలో 10 ప్రతిభావంతమైన కృత్యాలను జిల్లా స్థాయి మేళాకు ఎంపిక చేశారు.సమన్వయం %ఽ% సత్కారం కార్యక్రమాన్ని ధర్మసాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ధర్మ ప్రకాష్, బాలికల ఉపాధ్యాయులు మురళి సమన్వయం చేశారు. ముగింపు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ ప్రశంసా పత్రాలను అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# తరిగొప్పుల మండలంలో పలు సమస్యలపై భాజపా పార్టీ ఆధ్వర్యంలోఎమ్మార్వోకి వినతి పత్రం

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తరిగొప్పులమండల పలు సమస్యలపై భాజపా మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలో గల పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తరిగొప్పుల మండలానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనగామ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు శోభనబోయిన శివరాజ్ యాదవ్ తో కలిసి తహసిల్దార్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది . ఇంకా ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ భవనాలు ఇప్పటివరకు సొంత భవనాలు లేక అద్దె ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు అన్నారు. అదేవిధంగా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలో ఇటీవల దొంగల బీభత్సంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కాబట్టి నిఘా నేత్రాలను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు అదేవిధంగా అర్హులైన ఇల్లు లేని పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లుఇవ్వాలన్నారు మండలానికి సంబంధించిన అన్ని గ్రామ పంచాయతీలకు లింకు రోడ్లు నిర్మించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ,ప్రధాన కార్యదర్శులు పబ్బోజు రాంబ్రహ్మచారి, కొన్నెరాజు గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడవత్ రాజు నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటీ రాజు ,బూత్ అధ్యక్షులు రాజశేఖర్ ,బెల్లం రమేష్ ,జిలసతీష్ , యువమోర్చా నాయకులు రాజు యాదవ్ ,అనిల్ నాయక్, అంకం నాగభూషణం , సంపత్ రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాజీపేట తాళ్ల పద్మావతి కళాశాలలో

## ఆంటీ ర్యాగింగ్ డ్రగ్స్ అవగాహన సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ కాజీపేట మండల ప్రతినిధి మహేందర్ రెడ్డి:హనుమకొండ జిల్లా కాజీపేట మండలం సోమిడి గ్రామంలోని తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఘనంగా ఆంటీ ర్యాగింగ్ మరియు డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ వల్ల కలిగే మానసిక ఇబ్బందులు జీవితాంతం మరచిపోలేనివి. అదే విధంగా డ్రగ్స్ వాడకం శారీరక,మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతోపాటు విద్యార్థి భవిష్యత్తును చీకట్లోకి నెడుతుంది అని హెచ్చరించారు. విద్యార్థులు చదువులో నిబద్ధతతో ముందుకు సాగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థుల ప్రతిస్పందనసదస్సులో పాల్గొన్న విద్యార్థులు ప్రశ్నలు అడుగుతూ తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మా తరహా యువతకు ఈ తరహా అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం ర్యాగింగ్ డ్రగ్స్ సమస్యలపై స్పష్టత వచ్చిందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. నిర్వహణ సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆర్. వేలు, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, మహేందర్ రెడ్డి సమన్వయం చేశారు. కళాశాల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ, మా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహిస్తాం. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ కూడా అత్యంత ముఖ్యమని మేము నమ్ముతున్నాం అని తెలిపారు. డైరెక్టర్ వంశీ చైతన్య మాట్లాడుతూ,డ్రగ్స్ మరియు ర్యాగింగ్‌పై యువతలో అవగాహన పెంచడం ద్వారా మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ పుల్లల కిషన్,ఎస్సై రాజకుమార్,ఎస్సై రామ్మోహన్ పాల్గొని విద్యార్థులకు సూచనలు చేశారు. కళాశాల సిబ్బంది పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...



# స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనుమతిస్తే బైండ్ల హక్కుల పోరాట సమితినందిగామ పద్మ పోటి:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):పత్రిక విలేకరులతో బైండ్ల హక్కుల పోరాట సమితి నందిగామ పద్మ ,వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి బైండ్ల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కాంగ్రెస్ తరపున టికెట్ ఇస్తే యాచారం మండలం గునుగల్ మేజర్ గ్రామపంచాయతీ నుండి జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి అఖండ విజయం సాధిస్తామని ,బైండ్ల హక్కుల పోరాట సమితి నందిగామ పద్మ, వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా మా యొక్క గునుగల్ గ్రామంలో ప్రజలందరూ నందిగామ పద్మ, వెంకటేశులు పోటీ చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. మీలాంటి నాయకులు మా యొక్క గ్రామంలో ఉన్నందుకు మాకు చాలా సంతోషమని గ్రామ ప్రజలు కోరుతున్నారు, ఎందుకంటే గునుగల్ . గ్రామీణ కాకుండా జిల్లాల నుండి మండలాల నుండి ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన అన్ని సౌకర్యాలు న్యాయం చేస్తున్నారని గున్గల్ , జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ ప్రజలు కోరారు. మీరు తప్పకుండా రానున్న ఎలక్షన్ లోపోటీచేయాలని గునుగల్ ప్రజలు గుసగుసలు అనుకుంటున్నారు. నందిగామ పద్మ ,వెంకటేశులు అధిష్టానం ఒప్పందం ప్రకారం టికెట్ ఇస్తే తప్పకుండా పోటీ చేస్తానని వారు పేర్కొన్నారు. అదేవిధంగా బి ఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఏమి ఒరగబెట్టింది ఏమిలేదని వారి స్వలాభాల కొరకు ప్రజలను వినియోగించుకున్నారు . తప్ప మరి ఇంకొకటి లేదని అన్నారు. అలాగే బీజేపీ ప్రభుత్వం అదే పరిస్థితి అని ఒక ప్రకటన తెలియజేశారు.







## ఎల్ఓసి చెక్కును అందించిన సీనియర్

# బిఆర్ఎస్ నాయకులు శేఖర్ మాస

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక తక ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుకానగర్ డివిజన్ కి చెందిన షేక్ యూసఫ్ (23 )గత కొంతకాలంగా ఆనరోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఉప్పల్ శాసనసభ్యులు బండారీ లక్ష్మారెడ్డి ఆదేశ అనుసరం నేపథ్యంలో రూ - 3,00,00/- ఎల్ ఓ సి చెక్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్ మాస ,షేక్ యూసుఫ్ కు అందించడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలోబాబా సమీర్,శ్యామ్,సేయద్ నబీ ,అవినాష్ యాదవ్ తదితరలు పాలుగొన్నారు.



# నూతన తహసిల్దార్ కి మట్టి గణపతితో స్వాగతం పలికిన నాయకులు

మహేశ్వరం మండల తహసిల్దార్ గా చిన్న అప్పలనాయుడు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి తహసిల్దార్ చిన్న అప్పలనాయుడు కి మట్టి గణపతి తో స్వాగతం పలికిన నాయకులు కడల భాస్కర్... అమీర్పేట్ గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి మట్టి గణపతి విగ్రహాన్ని ఇవ్వడం జరిగింది అలాగే వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు, ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల రమేష్ ఇమ్మడి ప్రవీణ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు



# పర్ణశాల ఆలయ సెక్యూరిటీ గార్డు పై చర్యలు తీసుకోవాలి.

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వ్యక్తిపై విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని పర్ణశాల ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్ కు పర్ణశాల గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. వ్యక్తి ఆలయ ప్రాంగణంలో మహిళలతో అసభ్యకరంగా మాట్లాడటం, మహిళలకు ఫోన్లు చేసి వేధించడం, మద్యం సేవించి దేవాలయానికి వచ్చి భక్తులకు ప్రసాదాలు అందించడం, అశుభ కార్యాలకు వెళ్లి అదే దుస్తులతో దేవాలయానికి వచ్చి లడ్డు ప్రసాదాలు భక్తులకు విక్రయిస్తున్నాడని, భక్తుల వాహనాల దగ్గర అనధికారకంగా డబ్బులు వసూలు చేయడం చేస్తున్నాడని ఆరోపిస్తూ స్థానిక గ్రామస్తులు ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్'కు వినతి పత్రం రూపంలో ఫిర్యాదు చేశారు. ఈ విషయాలపై గ్రామస్తులు ఆ వ్యక్తిని ప్రశ్నిస్తే మద్యం సేవించి నోటికి వచ్చినట్లు అసభ్యకరమైన పదజాలం వాడుతున్నాడని, కావున సెక్యూరిటీ గార్డు పై తగు విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామస్తులైన ద్రాక్షాయణి, మంగమ్మ, వరలక్ష్మి, లక్ష్మీ, లీలావతి, ప్రత్యూష, జయ, ప్రణీత, నాగరాణి, మౌనిక, మమత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# నాతి సవీందర్ కుమార్ గౌడ్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు26) సూర్యాపేట ప్రతినిధి: భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్




గా నాతి సవీందర్ కుమార్ గౌడ్ ప్రశంసా పత్రం అందుకున్న సందర్భంగా గౌడ ప్రొఫెషనల్స్ అండ్ అఫీషియల్స్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సవీందర్ కుమార్ గౌడ్ ను జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం గోపా జిల్లా కమిటీ అధ్యక్షులు బూర రాములు గౌడ్ మాట్లాడుతూ బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా చేసిన సేవలను గుర్తిస్తూ సవీందర్ కుమార్ కి ప్రశంస పత్రం రావడం అభినందనీయమన్నారు. సీనియర్ న్యాయ వాది,ఒకటో అదనపు కోర్ట్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాతి సవీందర్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదులు కాలానికి అనుగుణంగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షపాతిగా ప్రభుత్వం తరపున విధులు నిర్వహిస్తానని, తాను అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రం రావడంతో బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి యరగాని లక్ష్మయ్యగౌడ్, సీనియర్ జర్నలిస్టులు అయితగాని రాంబాబు గౌడ్, భూపతి రాములు గౌడ్ ,నామాల గురుమూర్తి గౌడ్, అంతటి విజయ్ గౌడ్, దోరేపల్లి రమేష్ గౌడ్, బెల్లంకొండ పుల్లయ్య గౌడ్,బొమ్మగాని సైదులు గౌడ్, ఖమ్మంపాటి జానయ్య గౌడ్, భూపతి నారాయణ గౌడ్, చీకూరి. లక్ష్మణ్ గౌడ్, బూర సుధాకర్ గౌడ్, కొండా రమేష్ గౌడ్, యరగాని లక్ష్మీనారాయణ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, కోలా సైదులు గౌడ్, కట్ల అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీసాయంచేసిన విశ్వమాత

బేతస్థ చైర్మన్ దుర్గం కరుణశ్రీ, ఆర్థిక ధర్మకర్త దుర్గం ప్రభాకర్ ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు26) సూర్యాపేట: కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత మదర్ థెరీసా అని బేతెస్థ చైర్మన్ దుర్గం కరుణశ్రీ, ఆర్థిక ధర్మకర్త దుర్గం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం దురాజ్పల్లి సమీపంలో చార్లెట్ అనాధ పిల్లల ఆశ్రమంలో మదర్ థెరిసా 115 వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ ఆనాధలకు, వ్యాధిగ్రస్థులకు అమ్మ అయినా మదర్ థెరిసా జన్మదినం రోజే మొదటి కార్యక్రమం చేపట్టటం నాకు చాలా ఆనందం గా వున్నదని, ఆమె స్పూర్తితో ఎన్నో మంచి కార్యక్రమాలు భౌవిషత్ లో తలపెట్టనున్నామని అన్నారు. సార్వత్రిక కార్యదర్శి మీసాల సైదులు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఆల్ ఇండియా పెడరేషన్ అఫ్ మదర్ థెరిసా సోషల్ ఆర్గనైగజెషన్ చైర్మన్ ఆర్థిక ధర్మకర్త దుర్గం



ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ థెరిసా (ఆగష్టు 26, 1910 - సెప్టెంబర్ 5, 1997), ఆగ్నీస్ గోక్షా బొజాక్షు గా జన్మించిన అల్బేనియా దేశానికి చెందిన రోమన్ కాథలిక్ సన్యాసిని. భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ అఫ్ ఛారిటీని భారతదేశంలోని కలకత్తాలో, 1950 లో స్థాపించింది. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగగ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరిచర్యలు చేసిందనీ1970 నాటికి మానవతా వాదిగా, పేద ప్రజల, నిస్సహాయుల అనుకూలురాలిగా అంతర్జాతీయ కీర్తి పొందిందనీ. అదిమాత్రమే కాకా ఈమె తన మానవ సేవకు గాను 1962లో పద్మశ్రీ పురస్కారమ, 1979లో నోబెల్ శాంతి పురస్కారాన్ని, 1980లో భారతదేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్నను పొందిందనీ, అది మాత్రమే కాకా ప్రపంచం వ్యాప్తంగా ఇంకా ఎన్నో అవాడ్స్ పొందుకున్నారని,మదర్ థెరీసా మిషనరీస్ అఫ్ ఛారిటీ బాగా విస్తృతమై, ఆమె చనిపోయే నాటికి 123 దేశాలలో 610 సంఘాలను కలిగి, హెచ్ఐవి/ఎయిడ్స్ , కుష్టు, క్షయ వ్యాధిగ్రస్తులకు ధర్మశాలలను, గృహాలను, ఆహార కేంద్రాలను, బాలల, కుటుంబ సలహా కార్యక్రమాలను, అనాథ శరణాలయాలను, పాఠశాలలను స్థాపించిందనీ ఆమె అనేక మంది వ్యక్తులచే, ప్రభుత్వాలచే, సంస్థలచే ప్రశంసింపబడిందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ జలగం జేమ్స్, సూర్యాపేట పట్టణ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ ప్రశాంత్ కుమార్,చివ్వేంల మండలం అధ్యక్షులు రెవ జి. బాలాజీ నాయక్ సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, రెవ పంది మార్క్, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ మొరుగురి రూబెన్,రెవ టి. కిరణ్ బాబు, జాటోత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 27 ఆగస్టు 2025

# విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






టామ్ కామ్ పై విద్యార్థులు సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం విదేశీ ఉపాధి కు భరోసా గా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు , అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76%-% 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6%-%10 లక్షలు వార్షిక ప్యాకేజ్)గ్రీస్ %-% హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాల పై ట్రైయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టామ్‌కామ్ మేనేజర్ శ్రీమతి ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు

మరో 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంత్రి పొంగులేటికి వినతిబిగణపసముద్రం భూ నిర్వాసితులకు వారి డిమాండ్కు తగ్గట్టుగానే నష్టపరిహారంవే సైడ్ మార్కెట్ తో తొలగిన ఇబ్బందులువనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి........ వనపర్తి జిల్లా ప్రజా గొంతుక (ఖిల్లా ఘణపురం)ఆగస్టు 26 రానున్న 3 సంవత్సరాల్లో వనపర్తి నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమేలక్ష్యమని , వనపర్తి నియోజకవర్గంను సంబంధిత గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారే దత్తత నియోజకవర్గం గా తీసుకోవడం జరిగిందని ఇళ్ల మంజూరుకు ఇబ్బందులు ఏమి ఉండవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుబిమంగళవారం మండల కేంద్రంలో రూ.1కోటి 90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను ఆయన ప్రారంభించారుబిఈ మార్కెట్ నిర్మాణంతో ఖిల్లా ఘణపురం మండల చిరు వ్యాపారులందరికి మార్కెట్ ఇబ్బందులు తొలిగాయని ఆయన పేర్కొన్నారుమార్కెట్లో వ్యాపారస్తులకు డిప్పు పద్ధతి ద్వారా వారి వారి స్థలాలను కేటాయిస్తారని అప్పటివరకు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారుఅనంతరం మండల పరిధిలోని 30 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 23 మంది %జవీ=ఖీ% లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులనుఅనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించే ఎమ్మెల్యే మాట్లాడారు20 నెలలో కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారురేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి నేడు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సన్న బియ్యం పంపిణీ నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారుపదేళ్ల కాలంలో %దీ=వా% ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే నేడు హామీలను అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారురైతులకు యూరియా కొరత ఎక్కడ లేదని మనకు ఇవ్వాల్సిన యూరియాను ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల ఇబ్బందులతో ఆటలాడుకుంటుందని ఆయన విమర్శించారుబివనపర్తి నియోజకవర్గంలో గతంలో తవ్విన కెనాల్లకు బొక్కలు పెట్టి అభివృద్ధి చేశామని బిల్లులు దండుకున్న నాయకులు ఎవరో ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే పేర్కొన్నారుఘణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు వారి డిమాండ్ కు తగ్గట్టుగానే ఎకరాకు 12 లక్షల 60 వేల రూపాయలను చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారుగతంలో అభివృద్ధి కేవలం శిలాఫలకాలకే పరిమితమై ఉండేదని నేడు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు ఎంతో వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారురానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో ఉండే ప్రతి వ్యక్తిని మీరు గెలిపించాలని ఇతరులు గెలిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఎమ్మెల్యే అన్నారుబి....... ఫోటో రైట్ అప్:1.2 మార్కెట్ను ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి. కూరగాయల వ్యాపారాలని పరిశీలిస్తున్న ఎమ్మెల్యేకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు విజయ్ కుమార్, సాయి చరణ్ రెడ్డి క్యామ వెంకటయ్య, వెంకట్రావు, రవి నాయక్, ఆగారం ప్రకాష్ యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, గంజాయి రమేష్ మార్కెట్ యార్డ్ పెద్దమందడి మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి , రమేష్ గౌడ్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం%-%1994 పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారీ మాట్లాడుతూ,, మన పెద్దపల్లి జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు పని చేస్తున్నాయని, జిల్లాలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని అన్నారు. గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేల రూపాయల జరిమాన విధించబడు తుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను కార్యాలయ సిబ్బంది బృందంతో తనిఖీ నిర్వస్తున్నామని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందో పరిశీలిస్తామని డి.ఎం.హెచ్.ఓ అన్నారు. అధికంగా అబార్షన్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సమన్వయం చేసుకుంటూ అబార్షన్ మాత్రల అమ్మకాలపై పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్, ఎంహెచ్ఎన్ డాక్టర్ బి. వాణిశ్రీ,పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఫాతిమా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కే రాజగోపాల్, డెమో వెంకటేశ్వర్లు, సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పీర్జాదిగూడ ప్రజల క 'న్నీటి కష్టాలకు శాశ్వత విముక్తి... తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి వర్షాకాలం వచ్చిందంటే వరద నీటిలో ఇండ్లు మునిగిపోయి,ఇంట్లో వస్తువులు కొట్టుకుపోయి,పిల్లల సర్టిఫికెట్లు తడిచిపోయి బిక్కుబిక్కున ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల కన్నీటి కష్టాలు అతి త్వరలో శాశ్వతంగా తీరబోతున్నాయి.బోడుప్పల్,పీర్జాదిగూడ కార్పొరేషన్ల పరిధిలోని వరద నీరు నేరుగా మూసీనదిలో కలిపేందుకు సుమారు 110 కోట్ల నిధులతో ప్రారంభమైన ఎస్ఎన్ డిపి పనులు శరవేగంగా చకచకా కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు తో కలిసి పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవిఎస్ ఎన్ డి పి పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమైన ఎస్ ఎన్ డిపి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ముందుకు సాగలేదు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పీర్జాదిగూడ ప్రజల కన్నీటి కష్టాలను తొలగించేందుకు కాంగ్రెస్ పెద్దల చొరవతో ఎస్ ఎన్ డిపి పనులు పున:ప్రారంభమై యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. మరి కొద్ది రోజుల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజల వరద కష్టాలకు విముక్తి లభించబోతుంది.ఎస్ ఎన్ డి పి పనులు శరవేగంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర రావు,ఎస్ ఎన్ డి పి అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంట్రాక్టర్లకు పీర్జాదిగూడ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తుంగతుర్తి రవి అన్నారు.








# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మట్టి గణపతిని పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజిద్దాం పర్యవరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థిని విద్యార్థుల కు మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా మన పర్యావరణం మన ఆరోగ్యంగా ఉండాలంటే.. మట్టి గణపతులనే పూజించాలని తెలియజేస్తూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన సమతా ప్రకాష్

# మట్టి గణపతి పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు

హనుమాన్ దేవాలయంలో.. మహేశ్వరం సీఐ చేతుల మీదుగా... మట్టి గణపతుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ అధ్యక్షులు రాజు గొల్లూరు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఘట్టుపల్లి వీర హనుమాన్ టెంపుల్ లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజు గొల్లూరి ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు హాజరైనారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడం పర్యావరణానికి మంచిది మరియు స్థానిక కళాకారులకు ప్రోత్సహించినట్టు ఉంటుంది.అందరూ సాధ్యమైనంత వరకు మట్టి వినాయకులను పెట్టాలని యూత్ కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రసాద్,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్,ఆవుల రమేష్, మంత్రి బాలరాజ్,బొల్లు కుమార్,యూత్ కాంగ్రెస్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సుధాకర్, నాగేందర్, భాస్కర్, రవీందర్, రాజశేఖర్, ఆకాష్, విజయందర్,రాజు నాయక్, గణేష్ మరియు శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.






# టి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులుగా రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు26) సూర్యాపేట: తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా రాజబోయిన శ్రీకాంత్ ముదిరాజు నియమితులయ్యారు.ఆ సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి కోలా కరుణాకర్ ముదిరాజ్ లు హైదరాబాద్ లో నియామక పత్రం ను మంగళవారం అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా రాజబోయిన శ్రీకాంత్ మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడిగానియమించిన రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ ల అభివృద్ధి కొరకు, వారి సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరమైన రంజిత్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాషాబోయిన శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అటెమ్ రమేష్ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, స్వామి ముదిరాజ్, రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ను

## పరామర్శించిన దాసరి మనోహర్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు పెద్దపల్లి పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మాజీ కౌన్సిలర్ నాంసాని సరేష్ బాబు తండ్రి నాంసాని మోహన్ అనారోగ్య కారణాల వలన ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి మోహన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి ,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, చొప్పరి అన్వేష్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించాలి

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.మట్టితో తయారు చేసిన గణపతులను పూజించాలని సూచించారు.పర్యావరణం దెబ్బతినకుండా కాపాడాలనే ఉద్దేశంతో గ్రామాలలో,వివిధ



పాఠశాలలో గాని ప్రజలు, విద్యార్థులు మట్టితో చేసిన గణపతులను పూజించాలని అన్నారు.ప్రజలంతా మట్టితో తయారుచేసిన గణపతులను మాత్రమే పూజించాలని పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులను ఉపయోగించకుండా మట్టితో తయారుచేసిన గణపతులని ప్రజలందరూ ఉపయోగించి పర్యావరణ కాపాడాలని సూచించారు.యువజన సంఘాల ముఖ్య నాయకులు,విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ని..

# సన్మానించిన సి హెచ్ యాదయ్య

మహేశ్వరం నూతన తహసిల్దార్ గా.. అప్పలనాయుడు మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ అప్పలనాయుడుని సన్మానించిన మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పేద ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలని తెలియజేస్తూ మహేశ్వరం మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు





# అందెల కు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆహ్వానం

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం లో... నేటి నుండి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వహించనున్న ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు ని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బాలాపూర్ గ్రామస్తులు నవారు శ్రీనివాస రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మా రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, శంకర్ రెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో వాడవాడల

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ.. తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మట్టి గణపతిని పూజిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అనే నినాదంతో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని కాలనీలలో మట్టి గణపతి విగ్రహాల పంపిణీకి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వరరావు,ఎమ్మార్వో హసీనా,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,కాంగ్రెస్ నాయకులు అల్వాల దేవేందర్ గౌడ్,డి ఈ సాయినాథ్ గౌడ్,వార్డ్ ఆఫీసర్ రేఖ,వర్క్ ఇన్స్పెక్టర్ తిరుపతి,వార్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి ఇతరమునిసిపల్ అధికారులతో కలిసి పాల్గొని ఆయా డివిజన్లలో ప్రజలకు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని డివిజన్లో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని, కార్పొరేషన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో కుటుంబ సమేతంగా వినాయక చవితి ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ పీర్జాదిగూడ ప్రజలందరికీ తుంగతుర్తి రవి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.










# ఉత్తమ ఉద్యోగికి ఘనంగా సన్మానం..

కుల్కచర్ల ఆశ్రమ పాఠశాల సిబ్బంది. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వార్డెన్ సుందర్ రాజ్ కు గిరిజన అభివృద్ధి శాఖ తరపున ఉత్తమ సేవలకు తగిన గౌరవం దక్కడం వల్ల పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీకాంత్,రాజేందర్,సతీష్,కృష్ణయ్య, నర్సిములు,వంశీ,వెంకటయ్య మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న మా ప్రధానోపాధ్యాయులు సుందర్ రాజు కు ఈ అమూల్యమైన అవార్డు రావడం మాకు,మా పాఠశాలకు చాలా గర్వాంగా ఉందని కొనియాడారు.అదేవిధంగా వారి యొక్క శేష జీవితంలో ఇలాంటి అవార్డులు మరెన్నో సంపాదించాలని మనస్ఫూర్తిగా మా పాఠశాల సిబ్బంది తరుపున కోరుకుంటున్నామని అన్నారు.ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీతగా సుందర్ రాజుకు గిరిజన విద్యార్థులకు చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉద్యోగి అవార్డు ఇవ్వడం పట్ల గర్వంగా ఉందని అదేవిధంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు,గోపాల్,రాజు, రమేష్,నర్సు,తదితరులు ఉన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దాం..

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని సంరక్షిద్దామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని తెనుగువాడ ఎంపీ.పీ.ఎస్. పాఠశాలను సందర్శించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అదనపు తరగతుల గదుల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తరగతి గదులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాలలోని విద్యార్థులకు మట్టి గణపతి విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. వినాయక చవితి పండుగ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు. పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు పాఠశాల సిబ్బందికి జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఏ.ఈ.సతీష్,ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# మర్రిగూడ అంగన్వాడి కేంద్రంలో వినాయక చవితి వేడుకలు:

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ: మర్రిగూడ మండల అంగన్వాడీ కేంద్రంలో ముందస్తు వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. చిన్నారులకు మట్టితో చేసిన వినాయకుడికి పూజలు చేసి నై వైద్యం వినాయకుడికి సమర్పించారు. ఈ సందర్భంగా చింతపల్లి సిడిపిఓ సక్కుబాయి మాట్లాడుతూ ,పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడిని పూజించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యశోద, పార్వతి ,అంగన్వాడి టీచర్ రమాదేవి ,ఆలీమా తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్ దివ్యాంగుల మహాగర్జన విజయవంతం చేయండి

బెజ్జంకి సతీష్ మాదిగ జిల్లా అధికారలి ప్రతినిదిప్రజా గొంతుక/మల్యాల,మల్యాల మండల కన్వినర్ ముప్పారపు రామస్వామి దివ్యాంగుల ఎడిపెల్లి శ్రీనివాస్, ఆధ్వర్యంలో వృద్ధులు దివ్యాంగులతో సమావేశం మల్యాల మండలం లంబాడిపల్లి గ్రామం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ పెన్షన్ దారులకు కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులకు బీడీ పెన్షన్, గీత,నేత, కార్మికులకు 2000 నుండి 4000 రక్త హీనత కలిగిన వారికి 15000 వరకు పెంచుతామని నమ్మించి అధికారంలోకి వచ్చి దాదాపు 20 నెలల గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా వారి బకాయిలను చెల్లించకుండా పెన్షన్ దారులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ సెప్టెంబర్ 9న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన ను విజయవంతం చేయండి అని పిలుపునిచ్చారు . పెన్షన్లు పెంచకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో కన్వినర్ ముప్పారపు అశోక్, కో కన్వినర్ కొత్తూరి చంద్రయ్య, చిర్ర రాజమల్లయ్య, కట్కూరి రాజమల్లయ్య, కట్కూరి నచ్చయ్య,పొన్నం హన్మండ్లు, పందిరి గంగవ్వ, కొండూరి లక్ష్మినర్సు, జంబార్తి భీమక్క, కట్కూరి పోషయ్య తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా బాధ్యతలు చేపట్టిన గెజిటెడ్ హెచ్ఎం కు

# శుభాకాంక్షలు తెలిపిన టి ఎస్ యుటిఎఫ్మర్రిగూడమండల కమిటి:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:) మర్రిగూడజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ జాటోత్ రూప్ సింగ్ గారిని మంగళవారం రోజు టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కారం తో శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా టి ఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు నాగవరం శ్రీనివాసరావు, పున్న కృష్ణయ్య గార్లు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్రిగూడ , స్కూల్ కాంప్లెక్స్ మర్రిగూడ పరిధిలోని పాఠశాలల విద్యార్థుల విద్యా భివృద్ధికి ,ప్రభుత్వ విద్య బలోపేతానికి నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేయాలని ఆ సందర్భంగా వారు కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ మండల ఉపాధ్యక్షులు ఎస్.వెంకటట్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పి. నాగేంద్రమ్మ, బి. రమాదేవి , వి.సుధారాణి, ఎన్.లలిత,జి.కల్పన, సిరజుద్దీన్, నాగేశ్వరరావు, రమేశ్ ఐఇఆర్పి, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 27 ఆగస్టు 2025



# యూరియా కోసం రైతుల ధర్నా.

సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు6//యూరియా కొరతను నిరసిస్తూ మంగళ వారం నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులు ధర్నా రాస్తా రోకో చేపట్టారు.అదే సమయంలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి నర్సాపూర్ నుండి గోమారం వెళ్తుండగా,వాహనాన్ని ఆపి యూరియా అందడంలేదు అంటూ రైతులు ఎమ్మెల్యే తో మొర పెట్టుకున్నారు.వెంటనే ఎమ్మెల్యే స్పందించి రైతులకు మద్దతు గా సునీతా రెడ్డి రోడ్డు పై బైఠాయింన్చారు.సుమారు అరగంట పాటు జరిగిన ధర్నా నేపథ్యంలో వాహనాలు ఎక్కడి కక్కడ స్తంభించిపోయాయి.సమాచారం తెలుసుకున్న స్తానిక పోలీసులు నిరసన కారుల వద్దకు చేరుకుని ఎమ్మెల్యే సునీతా రెడ్డి తో పాటు కొంత మంది నిరసన కారులను అదుపులోకి తీసుకొని నర్సాపూర్ పోలీస్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజులుగా ఆయా గ్రామాలనుండి రైతులు వచ్చి యూరియా కోసం నిరీక్షిస్తున్న రైతుల ను పట్టించు కోవడంలేదని అధికారులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్క రైతుకు ఒకటి కాకుండా వారికి అవసరమైనన్ని యూరియా బస్తాల ను సరఫరా చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోతున్నారని,ఇకముందు ప్రభుత్వం రైతులనుండి నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్,బిక్షపతి, శేఖర్,తదితరులు పాల్గొన్నారు

# మర్రిగూడఆదర్శ పాఠశాల నిధులను దుర్వి నియోగం చేసిన ప్రిన్సిపల్ శివ స్వరూప రాణి:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న శివ స్వరూప రాణి పాఠశాల అభివృద్ధి విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులను దుర్వినియోగం చేసి ఇష్టానుసారంగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఉపాధ్యాయులను గుంపులుగా విభజించి అన్ని తానై విద్యార్థుల పొట్ట కొడుతూ వారికి కావలసిన మౌలిక వసతులు త్రాగునీరు బాత్రూమ్స్ క్లాస్ రూమ్స్ మధ్యాహ్న భోజన విషయాల్లో జరిగిన అవకతవకలపై పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ,గౌరవ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మర్రిగూడ లో జరిగిన భూభారతి కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శివస్వరూపరానిపై ఫిర్యాదు చేయడం జరిగింది .వీరితోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి గ్రీవెన్స్ ఛాంబర్ లో ఎడ్యుకేషన్ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఏడి శ్రీనివాస చారి కార్యాలయంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది .ఇట్టి ఫిర్యాదు పై మర్రిగూడ మండలం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విద్యాభివృద్ధి కోసం తన వ్యక్తిగతంగా కూడా స్పందిస్తూ చేయూతనందిస్తున్న శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించి శివ స్వరూప రాణి పై అనేక ఫిర్యాదులు వస్తున్నాయి, తక్షణమే సస్పెండ్ చేయాలని డైరెక్టర్ నవీన్ నికోలస్ స్ తో మాట్లాడి ఆదర్శ పాఠశాలను



అభివృద్ధి పరచాలని ఆలోచనతో చొరవ చూపించడం అభినందనీయమని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ,కలిసి అభినందనలు తెలపడం జరిగింది .గౌరవ శాసనసభ్యులు తక్షణమే పాఠశాలను సందర్శించి మర్రిగూడ మండల అన్ని గ్రామాలకు సంబంధించి ఉన్నటువంటి ఆదర్శ పాఠశాలకు విద్యార్థుల విజ్ఞాన కోసం తోడ్పడే ప్రిన్సిపల్ లో ఏర్పాటు చేయాలని ఇక్కడ ప్రిన్సిపల్ సస్పెండ్ అయిన ప్రిన్సిపాల్ నిధుల దుర్వినియోగంపై కూడా పూర్తిస్థాయి విచారణ నామమాత్రం కాకుండా జరిగే విధంగా చూడాలని ఆయన అన్నారు .శివ స్వరూప రాణి ఏకపక్ష ద్వారానని నిరసిస్తూ మండల వ్యాప్తంగా స్పందించిన అందరికీ పి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఛేల్లం పాండురంగారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .భవిష్యత్తులో ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న ఏ ఉపాధ్యాయుడైన విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఆయన అన్నారు .శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని సన్మానించిన వారిలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ ,పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండికోట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్ పదవులు మరో ఆరు నెలలు పొడగింపు

పిఏసిఎస్ ఛైర్మన్ల మార్పుపై మంత్రి తుమ్మలతో కేఎల్ఆర్కిచ్చెన్న సూచనను రాష్ట్రవ్యాప్తంగా సొసైటీలకు వర్తింపు.?ఛైర్మన్ల పదవి కోసం కాంగ్రెస్ లో పెరిగిన ఆశావాహులు ( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పిఏసిఎస్ ఛైర్మన్ల మార్పుపై వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావుతో ఫోన్లో మాట్లాడారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.రాష్ట్రవ్యాప్తంగా కో-ఆపరేటివ్ సొసైటీల కాల పరిమితి ముగిసినందున్న మరో ఆరునెలలు పొడిగింపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది.ప్రస్తుతం అధికారపార్టీ కాంగ్రెస్ ఉండటంతో బ్యాంక్ డైరెక్టర్లు ఛైర్మన్ పదవి కోసం కేఎల్ఆర్ ను ఆశావాహులు సంప్రదిస్తున్నారు. పార్టీ కోసం పని చేసి… అర్హతలు ఉన్న వారికి పట్టం కట్టాలని కిచ్చెన్న భావిస్తున్నారు.ప్రస్తుతం మహేశ్వరం, కందుకూరు మండలాలు, భాగ్యనగర్ బ్యాంకులకు ఛైర్మన్ల పదవి కోసం పోటీ నెలకుంది.ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మలతో మార్పు- చేర్పులపై లక్ష్మారెడ్డి మాట్లాడటం రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది.



# మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాజీ కౌన్సిలర్ ఏ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ జల్ పల్లి మున్సిపల్ పరిధి జల్ పల్లి గ్రామంలో మున్సిపల్ కార్మికుడు యంజల అశోక్ తేదీ14/8/2025 నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది అది తెలుసుకున్న బిజెపి పార్టీ. 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎనగండ్ల ప్రశాంతి శ్రీధర్ గౌడ్. యంజల అశోక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జల్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు మనోజ్ కుమార్. చింతకింది ప్రవీణ్ పాల్గొన్నారు




# సిఐ ను సత్కరించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ తాళ్లూరి వెంకటప్పయ్య ను బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లోని సిఐ చాంబర్లో కలిసి, సీఐ గా పదోన్నతి పొంది నూతనంగా దుమ్ముగూడెం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వెంకటప్పయ్యకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తడికల శివ మాట్లాడుతూ వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగిన పోలీస్ అధికారి దుమ్ముగూడెంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టడం శుభ పరిణామం అని శాంతి భద్రతలను నెలకొల్పే విషయంలో పోలీస్ యంత్రాంగానికి బిఎస్పీ నాయకత్వం ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండా చరణ్, దుమ్ముగూడెం మ్ముగూడెం మండల పార్టీ ఇన్చార్జి తుర్రం రాజు, దుమ్ముగూడెం పార్టీ మండల అధ్యక్షులు కొండా ప్రమోద్, మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకట్ బహుజన్ వాలంటీర్ ఫోర్స్ భద్రాచలం డివిజన్ కన్వీనర్ ములకల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జూనియర్ ఆర్చరీ టైటిల్ ఛాంపియన్షిప్ చికిత కు అభినందనలు తెలిపిన హైకోర్టు న్యాయవాది.

ప్రజా గొంతుక న్యూస్/ ఎలిగేడుకెనడాలో జరిగిన ప్రపంచ ఆర్చరీ యూత్ ఛాంపియన్షిప్లో ఇండియా తరఫున చరిత్ర సృష్టించి అండర్ 21 మహిళల విభాగంలో స్వర్ణ పథకాన్ని సాధించిన ఎలిగేడు మండల సుల్తానాపూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కు హైకోర్టు న్యాయవాది ,ఎలిగేడు మండలం మాజీ వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ ఈ ఘనత సాధించిన తొలి భారతీయ క్రీడాకారునిగా చరిత్రలో నిలిచిందని దేశానికి, రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి అద్భుత విజయాలు సాధించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ప్రజా సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత.

బిజెపి మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి.(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:26:: మద్దూరు న్యూస్::మండల ప్రజల సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని,బిజెపి పార్టీ మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి మరియు జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమా రాణి ఆధ్వర్యంలో, మంగళవారం నాడు మద్దూరు మండల తహసీల్దార్ ఏ.జి.రహీం కి వినతి పత్రం అందజేయడం జరిగింది. చుట్టూ ప్రక్కల గ్రామాలలో అర్హులైన నిరు పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా గ్రామంలో ఉన్న సమస్యలు, వీధిలైట్లు, మురికి కాలువలు, సీసీ రోడ్ల వంటి సమస్యలు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని, వెంటనే సంబంధిత అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షాన భారతీయ జనతా పార్టీ సమూహంలో, మండల ప్రజలను మూకుమ్మడిగా ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేస్తామన్నట్లు, మోకు ఉదయ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొంగొని బాలు, బియ్యి రమేష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు దాసరి కృష్ణ రెడ్డి, బూత్ అధ్యక్షుడు సిరిమల్లె సురేష్, బొడపట్ల వినయ్ కుమార్, సందీప్, సాయి, యాచరేని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.






# ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని రాహుల్ గాంధీకిపోస్ట్ద్వారా లేఖలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట అగస్టు 26 :హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి పోస్టు కార్డు ద్వారా ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని లేఖలు పంపుతూ మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ్యులు పోస్టు కార్డు లేఖలు పంపారు వివరాల్లోకి వెళ్తే హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పోలిశెట్టి గణేష్ ఆధ్వర్యంలో ఉద్యమకారులందరూ 2023లో ఎన్నికల మేనిఫెస్టోలో అమలుపరిచిన అంశాలను ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని 250 గజాల ఇంటి స్థలం 25వేల గౌరవ వేతనం ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండలం (టీయూఎఫ్) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు రంగు మహేందర్, పోలిశెట్టి గణేష్, గిద్ద మరి సురేష్ మండల నాయకులు ఎండి రఫీ, వనం దేవరాజు, సామల బిక్షపతి, మారపల్లి సదానందం, భాసని నవీన్, తుమ్ము ప్రభాకర్, కానుగుల నాగరాజు, ఎండి రాజు మహ్మద్, చిందం ప్రభాకర్, కొడపాక బాబు,జోగి రెడ్డి శంకర్ రెడ్డి ,కోలా ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలి



కుల్కచర్ల ఎస్ఐ.రమేష్ కుమార్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, చౌడాపూర్ రెండు మండలాల లోని అన్ని గ్రామాలలో గణేష్ మండపాల దగ్గర భక్తుల భద్రత కోసం ప్రతి మండప నిర్వాహకులు ఎలక్ట్రిషన్ తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని కుల్కచర్ల ఎస్సై.రమేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.ముఖ్యంగా విద్యుత్ తీగల క్రింద లేదా ట్రాన్స్ఫార్మర్ దగ్గర మండపాలు ఏర్పాటు చేయొద్దని సూచించారు.లైసెన్స్ కలిగిన ఎలక్ట్రిషన్ ద్వారానే వైరింగ్ ఏర్పాటు చేయాలని లేనియెడల ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలిపారు.వైర్లలో ఎలాంటి జాయింట్ లేకుండా అమర్చాలని ఆయన సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.. చిక్కిరి శ్రీకాంత్

## తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

(ప్రజాగొంతుక ప్రతినిధి రంగారెడ్డి ఆగస్టు 26:)



రంగారెడ్డి జిల్లా తెలంగాణ అసైన్డ్ భూమి సమితి ఉపాధ్యక్షులు చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.....వినాయక చవితి ప్రతీ యేడు లాగే ఈ సంవత్సరమూ వస్తుంది.మనం మళ్లీ ఆయన విఘ్నాధిపతి అని,మూషిక వాహనుడని,పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని చెప్పుకుంటాం.ఇంతలో నిమజ్జనానికి ముహూర్తం వస్తుంది. స్వామి వారి ప్రతిమల్ని నీళ్లలో కలిపేస్తాం.అంతటితో మన భక్తి పారవశ్యం గంగపాలై సమాప్తమైపోతుంది! అసలు గణపతి వృత్తాంతం నుంచి ఇంతకంటే కొత్తగా తెలుసుకునేది ఏం లేదా? లంబోదరుడి ఉదార కోణం అంటూ ఏం లేదా? వినాయకుడు కూడా ఇతర అందరు హిందూ దేవుళ్లలాగే ఎన్నో మర్మాలు దాచుకున్న వాడు! ఊరికే కోరికలు కోరుకుని ఆయన దయతో నేర్చుకోవటం కాదు... ఆయన నుంచే మనం ఎంతో ప్రేరణ పొందవచ్చు! దీనికి భక్తితో పాటూ కాస్త శ్రద్ధ కూడా అవసరంగణపతి వ్రత కథలో మనకు మొట్ట మొదట ఎదురయ్యేది ఆ పార్వతీ నందనుడు శివుడ్ని అడ్డగించటం.తల్లి ఆజ్ఞ మేరకు ద్వారం వద్ద వున్న తాను స్వయంగా పరమేశ్వరుడే వచ్చినా అనుమతించడు.ఇందులోంచి కొందరు నాస్తిక వాదుల్లాగా... "శివుడికే తన కొడుకు ఎవరో తెలియాదా?" వంటి మూర?పు ప్రశ్నలు వేయకుండా కాస్త ఆలోచిస్తే మనకు ఒక విషయం స్పష్టం అవుతుంది!విఘ్నేశ్వరుడు తనకు ఒక పని అప్పజెబితే దాన్ని ఎంత నిజాయితీతో, నిర్భీతగా చేశాడు... ఇదీ గ్రహించాల్సింది! అలా తన కర్తవ్యం పాటించే క్రమంలో ప్రాణాలకే ముప్పొచ్చినా బెదరలేదు. చెదరలేదు. బాలగణపయ్య మనకు నేర్పే మొదటి పాఠం ఇది!శివుడి ఆగ్రహం కారణంగా గజ ముఖంతో గజాననుడు అయిన అఖు వాహనుడు మరో సారి తన తెలివి ప్రదర్శిస్తాడు.విఘ్నాధిపత్యం కోసం కుమార స్వామితో పోటికి దిగాల్సిన అవసరం ఏర్పడితే ఆవేశపడి పరుగులు తీయడు. తెలివిగా తల్లిదండ్రుల్నే దైవాలుగా గ్రహించి వారికి ప్రదక్షిణ చేసి అనంత పుణ్యాన్ని పొందుతాడు.సుబ్రహ్మణ్యుడు ఎంత వేగంగా పుణ్యనదులన్నీ చుట్టి వచ్చినా తాను ముందే విజయం సాధిస్తాడు! ఈ ఉదంతంలో గణపతి బలం కంటే తెలివి ఎంత ముఖ్యమో నిరూపిస్తాడు!శివుడ్ని అడ్డగించినప్పుడు ధైర్యం, కుమార స్వామితో పోటిపడ్డప్పుడు తెలివి ప్రదర్శించిన స్కందాగ్రజుడు .... వ్యాసుడి వద్ద తన వేగాన్ని ప్రయోగిస్తాడు.వ్యాస మహర్షి మహాభారతం రచించాలనుకున్నప్పుడు ఈయనే ఆయనకు సమాధానమయ్యాడు! వ్యాసుడు చెబుతోన్న వేగం కంటే రెట్టింపు వేగంతో గణపయ్య మహాభారతమంత గ్రంథస్తం చేశాడు! ఇంతే కాదు, మరో సందర్భంలో వినాయకుడు రావణాసురుడి తప్పుడు ప్రయత్నానికి అడ్డుపడతాడు. ఆత్మ లింగం పట్టుకుని లంకకి వెళుతోన్న దశకంఠుని బ్రాహ్మణ బాలుడిగా మారు వేషంతో మోసగిస్తాడు.అవసరమైతే చెడుని ఎదుర్కోటానికి కాస్త వక్ర మార్గంలో అయినా ప్రయాణించటం తప్పు కాదని సందేశం ఇస్తాడు.నిజానికి రావణాసురుడు శివుని మెప్పించి ఆత్మ లింగం ఇంటికి తీసుకుపోతుంటే మోసగించి వేరోక చోట ప్రతిష్ఠంచటం తప్పు.కాని,ఆత్మ లింగం తనకు దక్కితే రావణుడు ఎలా విజృంభిస్తాడో అందరికీ తెలిసిందే! అందుకే,చెడ్డవానికి మేలు జరగకుండా వుంచేందుకు తానేం చేయాలో అది చేస్తాడు విఘ్నేశుడు! చెడుపై పోరాటంలో ఆయనలోని ఈ లక్షణం మనమూ నేర్చుకోవాలి.మొత్తం మీద,గణపతి దేవుడిగా మన కోరికలు తీరుస్తాడన్నది ఎంత నిజమో... ఒక ప్రేరణగా తన వృత్తాంతంతో ఎన్నో మంచి లక్షణాలు నేర్పుతాడన్నదీ అంతే నిజం! అవి శివుడ్ని ఎదిరించిన ధైర్యం కావొచ్చు, స్కందుడ్ని ఓడించిన తెలివి కావొచ్చు, వ్యాసుడ్ని మెప్పించిన వేగం కావొచ్చు, రావణుడ్ని మోసగించిన సమయస్ఫూర్తి కావొచ్చు. మనకు నేర్చుకోవాలనే శ్రద్ధే వుండాలిగాని లంబోదరుడు బోధించే పాఠాలెన్నో!!... సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్

## గిరిజన గ్రామాలు, తండాల అభివృద్ధి కార్యచరణ రూపకల్పనకు గ్రామాలలో పర్యటించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్




ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో ప్రభుత్వ ఆదేశాల క్రమము గిరిజన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కొరకు అంచనాలను తయారు చేయడానికి జగన్నాథ్ పూర్ మరియు నాయకపు గూడెం గ్రామాలలో పలు అభివృద్ధి పనుల కొరకు ప్రత్యక్షంగా పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్, జిల్లాలోనీ గిరిజన గ్రామాలు మరియు తండాలలో అవసరమైన పలు అభివృద్ధి పనులు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లు, వాటర్ ట్యాంకులు వంటి సౌకర్యాలను గుర్తించి, అవసరమైన అంచనాలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, డిపిఓ మదన్ మోహన్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మట్టి గణపతుల పంపిణీ చేసి, రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన: ఎంపీ రవిచంద్ర

ప్రజా గొంతుక /హైదరాబాద్/ ఆగస్టు /26రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వినాయక చవితి పర్వదినం సందర్భంగా పలువురు ప్రముఖులకు మట్టి గణపతులను బహుకరించారు.కాలుష్యాన్ని పారదోలేందుకు, పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలతో పాటు పూజకు అవసరమైన సామాగ్రిని నిహాల్, అక్షిత్, రితేష్ రెడ్డిలు%ష్ట్రజూం://ఎశీఎంష్ట్రంజూఅతీఞఋశ్రీఞఎ.ఎశీఎ ాూూ% ద్వారా భక్తులకు డోర్ డెలివరీ చేస్తున్నారు.యువ తేజాలు నిహాల్,అక్షిత్, రితేష్ రెడ్డిలను ఎంపీ రవిచంద్ర మరింత ప్రోత్సహిస్తూ సుమారు 300 విగ్రహాలను పంపిణీ చేసి, రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు..ఈ శుభ కార్యంలో భాగంగా మాజీ మంత్రులు గంగుల కమలాకర్,జోగు రామన్న,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, సంఘం ప్రముఖులు మీసాల చంద్రయ్య,సీ.విఠల్, రౌతు కనకయ్య,బండి పద్మక్క,మరికల్ పోత సుధీర్ కుమార్,బొల్లం లక్ష్మణ్,అనిల్,వేం వాసుదేవ రెడ్డి,ఇనుగుర్తి మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి,తన క్యాంప్ కార్యాలయ సిబ్బందికి, బంధుమిత్రులకు మట్టి గణపతులను అందించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## యూరియా సరఫరా చేసేది రాష్ట్ర ప్రభుత్వం కాదు కేంద్ర ప్రభుత్వమే.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26: మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య ఎదురైన తాను ముందుండి సమస్యను పరిష్కరిస్తానని అన్ని విధాలుగా అండదండలుగా ఉంటానని చెప్పి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, రైతులకు సమస్యను పరిష్కరించాలని రైతులతో పాటు రోడ్లపై బైఠాయించి రాస్తారోకో పాల్గొనడం తో తీవ్ర విమర్శలు వెల్లి వెతుతున్నాయి. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యే గెలిచినప్పటికీ రాష్ట్రాలకు యూరియాను సప్లై చేయడం కేంద్రం ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని తెలుసుకోకపోవడం దురదృష్టకరమని పెద్ద గొట్టిముక్కుల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని నాగరాజు యాదవ్ అన్నారు.బిఆర్ఎస్, బిజెపి పార్టీలో ప్రజలను తప్పు త్రోవ పట్టించి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమ పార్టీ అని మరోసారి రుజువైందని అన్నారు 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితి బిఆర్ఎస్ పార్టీది అని ఎద్దేవా చేశారు. 20 నెలల వ్యవధిలోనే ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల వ్యవధిలోనే నాలుగు లక్షల లబ్ధి నాలుగు లక్షల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను జారీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీని అన్నారు. సన్న వడ్లకు బోనస్, రేషన్ కార్డులు, ఉచిత బస్ సౌకర్యం, ఇందిరమ్మ,ఇండ్లు ఉచిత కరెంటు, ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సకాలంలో యూరియాని రాష్ట్రానికి అందించి రైతన్నల యూరియా కష్టాలను తీర్చాలని డిమాండ్ చేయడం జరిగింది.

## చెరువు తూము మరమ్మతులు చెయ్యాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ ప్రజా గొంతుక ఆగస్టు 26 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి:తెల్లవాగు చెరువు కుడి కాలువ తూము రిపేరు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. మంగళవారం పూసగూడెంలో తెల్లవాగు చెరువు సందర్శించి సుమారు 415 ఎకరాలు సాగుకు ఉపయోగపడే తెల్లవారు చెరువు కుడి కాలువ తూము లీకు అయి మూడు రోజులు అవుతున్న ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని తోము లీకు ద్వారా చెరువులో నీళ్లు మొత్తం వృధాగా పోతున్నాయని వర్షాకాలం అనంతరం పంటలకు సాగునీరు అందకుండా పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు సుమారు 415 ఎకరాలు ఈ చెరువుపై ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారని ఇప్పటికే పంటలు వేసినందున వర్షాభావ పరిస్థితులు ఎదురైతే చెరువులో నీరులేక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉన్నదని వెంటనే సంబంధిత అధికారులు తోమును రిపేర్ చేసి వృధాగా పోతున్న నీటిని ఆపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,నాయకులు మాలోత్ రావుజ,పోడియం వెంకటేశ్వర్లు,తేజావత్ జగ్గు,పులి వెంకటేశ్వర్లు,దుబ్బా వెంకటేశ్వర్లు,రామ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.




## మండల ప్రజలకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు.

గణేష్ ఉత్సవాల ప్రాముఖ్యతను తెలిపిన మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా. శివంపేట.



ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 26: మెదక్ జిల్లా. శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మండల ప్రజలకు గణేష్ చతుర్థి శుభాకాంక్షలు తెలిపారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. పశ్చిమ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా ప్రజలను ఏకం చేసేందుకు బాలగంగాధర్ తిలక్ 1893లో గణేష్ చతుర్థి వేడుకలను నిర్వహించారు. ప్రజలందరూ కలిసి జరుపుకునే సామాజిక ఉత్సాహంగా మార్చారు. మతపరమైన వేడుకను ప్రజలందరూ కలిసి నిర్వహించడం ద్వారా వారికి ఏకత్వాన్ని, దేశభక్తి గుర్తు చేశారు. ఆంగ్లేయులు స్వాతంత్ర ఉద్యమ సమావేశాలను నిషేధించడంతో గణేష్ ఉత్సవాలు నిర్వహించి జాతీయవాద ప్రసంగాలతో స్వాతంత్ర స్ఫూర్తిని నింపారు. అదేవిధంగా నేటి సమాజంలో దైవచింతనతో, ఆధ్యాత్మిక , కార్యక్రమాలతో భక్తి భావనలతో గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని హిందూ హిందూ బంధువులను కోరడం జరిగింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి..



ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు26//ముఖ్యమంత్రి సహాయ నిధినీ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.మంగళ వారం నర్సాపూర్, కౌడిపల్లి కి చెందిన లబ్ధి దారులకు కౌడిపల్లి లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు భరోసా లాంటిదని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ శ్రేణులు అమర్ సింగ్,దళావత్ రాజు నాయక్, సార రామా గౌడ్,ఏళ్ళమయ,మహిపాల్ రెడ్డి,ప్రవీణ్ కుమార్,కిషోర్ గౌడ్,ప్రతాప్, శ్రీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్వో, ఎండిఓ లకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ వినతిపత్రం అందజేశారు. దుమ్ముగూడెం మండలంలో ప్రధానంగా ఇసుక లారీల వల్ల పాడైన ప్రధాన రహదారి మరమ్మత్తులు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్లు పథకానికి నిధులు కేటాయించి సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని, వర్షాకాలంలో పారిశుధ్య చర్యలు పూర్తి చేసి రోగాలు వ్యాప్తి చెందకుండా నివారించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కుంజా ధర్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అవినీతిమయమైందని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రైతులకు రుణమాఫీ, మహిళల భృతి, విద్యార్థినులకు స్కూటీలు, పెన్షన్ల పెంపు వంటి ఏ హామీ అమలు కాలేదని విమర్శించారు. "ఓడ దాటేదాక ఓడ మల్లయ్యలి %-% లిఓడ దాటాక బోడి మల్లయ్యలా పాలన సాగిస్తూ, స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరపలేని చేతగాని ప్రభుత్వం అని ఆయన మండిపడ్డారు.అలాగే కల్లబొల్లి వాగ్దానాలతో రాష్ట్రాన్ని అవినీతి కూపంగా మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు గోదావరిలో కలిపారని గుర్తుచేసి, కేంద్రంలో మూడుసార్లు అధికారంలో ఉన్న, 18 రాష్ట్రాల్లో పాలన చేస్తున్న బీజేపీకి తెలంగాణలో ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కంద్రపు త్రినాథ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కుందనపు పవన్ కుమార్, మండల కార్యదర్శి దేగల సురేష్ బాబు, మండల ఉపాధ్యక్షుడు కోర్సా కామయ్య, మండల కార్యదర్శి పలికల రుక్మిణి, కుంజా బాలకృష్ణ, యువమోర్చా నాయకులు విగ్నేష్, పూనెం రాజారావు, శ్రీను, మైనార్టీ మోర్చా నాయకులు మహ్మద్, కోర్సా కామేష్, కొప్పుల కృష్ణారెడ్డి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 27 ఆగస్టు 2025



## పార్కులు రోడ్లుల సమస్యలు పరిష్కరించాలని దేప భాస్కర్ రెడ్డిని కలిసిన నాయకులు

అధికారులతో మాట్లాడిన దేప భాస్కర్ రెడ్డిరామకృష్ణాపురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన కాలనీ సంక్షేమ సంఘం (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ లోని పలు కాలనీ సమస్యల పరిష్కారానికై మహేశ్వరం నియోజకవర్గం దేప భాస్కర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న పార్కు, రోడ్ల సమస్యల పరిష్కారానికై సహకరించిన తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. వెంటనే క్షేత్ర స్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కార దిశగా తగిన చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగింది..వినాయక చవితి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో గణనాథుని ఆరాధించాలని నియోజకవర్గ ప్రజలందరిపై గణనాథుడి ఆశీస్సులు ఉండాలని, మీరు తలపెట్టే ఏ కార్యమైనా విఘ్నాలు లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ వినాయక చతుర్థి శుభాకాంక్షలు తెలియజేశారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి రామకృష్ణ పురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు పున్న గణేష్ నేత ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, బొడ్డుపల్లి మహేందర్, భరద్వాజ్, రామారావు, సాయి, శ్యాంసుందర్, పెద్దపూర సైదులు,దుర్గాప్రసాద్, శ్రీనివాస్,విజయలక్ష్మి, సుజాత రెడ్డి, జగిని ఉమా మరియు తదితరులు పాల్గొన్నారు..



## ముత్యంపేట లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ...

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలంలో ముత్యంపేట గ్రామంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసిన ముత్యంపేట కార్యదర్శి ఎం స్వప్న. ప్రధానోపాధ్యాయులు రాజయ్య. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు. మోదీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే విద్యార్థినీ, విద్యార్థులకు మోడీ కానుకగా సైకిళ్ల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, అందులో భాగంగానే మల్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్లను మంగళవారం రోజున అందించడం జరిగిందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు తెలిపారు. మల్యాల మండలంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం రోజున సైకిళ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమనికి ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి "నరేంద్రమోదీ కానుక" పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత సైకిళ్లను దశలవారీగా పంపిణీచేయడం జరుగుతుందని తెలిపారు..ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు గాజుల మల్లేశం. సామ మైపాల్ రెడ్డి. బొట్ల ప్రసాద్. కిల్లేటి రమేష్. పన్నాటి మల్లేశం. పొనుగంటి గౌతం. కట్కం లత. పొనుగంటి రమేష్. సంత శ్రీకాంత్. గుర్రం శ్రీధర్ గౌడ్. పొనుగంటి రాఘవేంద్ర. స్కూలు విద్యార్థులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం

నేదునూరు గ్రామంలో..డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:)రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం కందకూరు మండలం, నేదునూరు గ్రామంలో డ్రోన్ స్ప్రేయింగ్ అవగాహన కార్యక్రమం తో పాటు డ్రోన్ తో నానో ఎరువుల పిచికారీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం కందుకూరు మండలం వ్యవసాయ అధికారిని వై. లావణ్య మరియు సీఆర్ఐడిఏ (సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్), కేవీకే రంగారెడ్డి ఆద్వర్యం లో జరిగింది సంయుక్తంగా రైతులలో డ్రోన్ వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో నిర్వహించాయి. రైతులకు డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ముఖ్యంగా సమానంగా ఎరువులు/పెస్టిసైడ్లు పడడం,తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం కవర్ చేయడం,శ్రమ తగ్గడం, రసాయనాల ప్రభావం నుండి భద్రత,ఉత్పాదకత పెరుగుదల, ఖర్చులు తగ్గించడం వంటి ప్రయోజనాలు వివరించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు:డా. చంద్రకాంత్ ఎం.హెచ్, హెడ్ కేవీకే , డా. ఎస్. విజయ్‌కుమార్ వ్యవసాయ ఇంజనీరింగ్) డా. టి.వి.రావు, ప్రధాన శాస్త్రవేత్త, క్రీడా డా. భార్గవి, శాస్త్రవేత్త (అగ్రానమీ) డా. గౌతమ్ వీర్ చౌహాన్, ఎస్ఎమ్ఎస్ (అగ్రానమీ) జి. రాజు, టెక్నికల్ ఆఫీసర్ వ్యవసాయ అధికారులు వై. లావణ్య , కందకూరు మండలం అదేవిధంగా యువ ప్రొఫెషనల్స్ డి. సునీత్ మరియు డి. సాయికుమార్ కూడా ఈ అవగాహన కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు. మొత్తం 7 మంది రైతుల్లో 4 మంది మొక్కజొన్న పంట రైతులు, 3 మంది వరి పంట రైతుల వద్ద పిచికారీ చేయడం జరిగింది."స్థానిక రైతులు మల్లేశ్, మత్యాస్ రెడ్డి, అంజయ్య, సామ్యూల్ రెడ్డి 30 మంది రైతులు హాజరయ్యారు. తదితరులు ప్రత్యక్ష ప్రదర్శనలో పాల్గొని ప్రయోజనాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సాంకేతికత ఆధారిత వ్యవసాయ పద్ధతులు అవలంబించడం రైతుల ఉత్పాదకత పెంచడంతో పాటు, ఖర్చులను తగ్గించడంలో కీలకమని సందేశం ఇవ్వబడింది.కార్యక్రమంలో భాగంగా వరి మరియు మక్కజొన్న పొలాలలో ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించబడింది.

## ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎమ్మెల్యే కూనంనేని ఆగ్రహం

అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 26: కొత్తగూడెం ప్రభుత్వాస్పత్రి వైద్యులపై ఎంఎల్ కూనంనేని సాంబశివరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణానికి ఆకస్మికంగా చేరుకున్న ఆయన ఆస్పత్రి వరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి ఆస్పత్రి




నిర్వహణలోపంపై మండిపడ్డారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని పలు మార్లు హెచ్చరించానని, వరిసరాల పరిశుభ్రత కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి పద్ధతుల్లో ఉండటం సరైంది కాదని అసహనం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వద్దతి మార్చుకోవాలంటూ హెచ్చరించారు. సిబ్బంది వనితీరు, పద్ధతుల వలన చెడ్డపేరు వస్తుందని, ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చిన్న చిన్న కేసులను కూడా ఇతర ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు అందుతున్నాయని, జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులను వేరే ప్రదేశాలకు రిఫర్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని, ఇక్కడి సిబ్బంది రోగులకు వైద్యం అందించాలికదా, వైద్య సిబ్బంది, మందులు, వైద్యపరికరాల కొరత లేనప్పుడు ఎందుకు రిఫర్ చేస్తున్నారని నిలదీశారు. వైద్యవృత్తికి కట్టుబడి సేవాదృక్పదంతో పనిచేయాలని , మొక్కుబడి ఉద్యోగాలు చేస్తామంటే చర్యలు తప్పవన్నారు. ఇకనైనా వద్దతి మార్చుకొని పనిచేయాని, ఉద్యోగుల పనితీరు, ఆస్పత్రి నిర్వహణలో లోపాలు పునరావృతమైతే చర్యలకు సిఫారసు చేస్తానన్నారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు ఎస్ కె ఫహీమ్, గెడ్డాడు నగేష్, కేశవరావు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, దుర్గ, సతీష్ బాబు, నర్సింహా, అజీజ్, నీడల సుధాకర్ తదితరులు వున్నారు.



## పాఠశాలను సందర్శించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి అందెల శ్రీరాములు యాదవ్

విద్యా భారతి విజ్ఞాన కేంద్ర పాఠశాలను సందర్శించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మరియు శ్రీరాములు అందెలవిలువలతో కూడిన విద్యాలయాలుగా సరస్వతి శిశు మందిరాలు - కొండా విశ్వేశ్వర్ రెడ్డి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లోని విద్యా భారతి విజ్ఞాన కేంద్ర సరస్వతి శిశు మందిర్ విద్యాపీఠాన్ని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులకు విద్యతో పాటు.. సమగ్రవికాసాన్ని బోధించే పాఠశాలలు శ్రీ సరస్వతీ శిశుమందిరాలు అని...కేవలం చదువుకే పరిమితం కాకుండా.. ఒక వ్యక్తిగా సమాజంలో మనుగడ సాధించేందుకు అవసరమైన జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని బోధిస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు వీర కర్ణ రెడ్డి, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, బిజెపి నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు రాంరెడ్డి, భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కుండే వెంకటేష్, తోట అరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గణనాదుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజల అందరిపై ఉండాలి

తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు పంతంగి వీరస్వామి గౌడ్.ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:వినాయకుడి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని.. ఐక్యతతో పాటు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నవరాత్రి వేడుకలను జరుపుకోవాలని కోరతూ తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ ప్రజలందరికి వినాయకచవితి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి విఘ్నాలు కలుగకుండా తెలంగాణ సమాజం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఏక దంతుడి దీవెనలతో ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా గణపతి నవరాత్రోత్సవాలు జరుపు కోవాలని అయన విజ్ఞప్తి చేశారు.





## పట్టణ జ్యువెలరీ అసోసియేషన్ అధ్యక్షులుగా అంతటి విజయ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు26) సూర్యాపేట: సూర్యాపేట పట్టణ జ్యువెలరీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంతటి విజయ్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మన్నెం సింహాద్రి యాదవ్, కోశాధికారిగా బూర్లె మధుసూదన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాపారులు గునగంటి రాములు, అంతటి రాములు, గుండా ఉపేందర్, అంతటి కృష్ణ, బోనగిరి పవన్ కుమార్, శ్రీరాముల శ్రీనివాస్, ఆకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు. సమతా ప్రకాష్

కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 26:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ సందర్భంగా.. నియోజకవర్గం ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ... ఎలాంటి పూజా కార్యక్రమాలు మొదలుపెట్టిన ఆ యొక్క గణనాథుని ఆశీస్సులు మొట్టమొదటిగా తీసుకొని కార్యక్రమాలు మొదలు పెట్టుకుంటాం కాబట్టి అలాగే ప్రతి ఒక్కరు కూడా మట్టి వినాయకులను పెట్టవలసిందిగా కోరారు.. పర్యావరణం కాపాడడం మన అందరి బాధ్యత అని తెలియజేస్తూ.. ఆ గణనాథుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరి పైన ఉండాలని సమతా ప్రకాష్ తెలియజేశారు



## తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వంతో పాటు పార్టీలు సన్నద్ధం కావడంతో తాజాగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ (తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషన్),ఏర్పాటు ప్రక్రియను స్పీడప్ చేసింది. ఎన్నికల నిర్వహణకు ముఖ్యమైన తుది ఓటర్ల జాబితా రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాలు, (ఫైనల్ ఓటర్ లిస్ట్), తుది ఓటర్ల జాబితా విడుదలకు తెలంగాణ ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ (రాణి కుముదిని) , అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా తుది ఓటర్ల జాబితాను సెప్టెంబర్ 2న ప్రదర్శించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ నెల 28న గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలాయాల్లో ప్రదర్శిస్తారు. ఈ నెల 29న జిల్లా ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. ఈ నెల 30న మండల స్థాయిలో ఎంపీడీవోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు స్వీకరిస్తారు. వాటిని పరిశీలించి పరిష్కరించనున్నారు. వచ్చే నెల 2న ఓటర్ల తుది జాబితా విడుదల చేయనున్నారు.



TELANGANA STATE ELECTION COMMISSION
1st Floor, DTCP Building, A.C. Guards, Hyderabad
NOTIFICATION

No.548/TGSEC-PR/2025 Dated:26.08.2025

In exercise of the powers conferred under Article 243-K of the Constitution of India read with Sections 10 and 11 of Telangana Panchayat Raj Act, 2018, the State Election Commissioner, Telangana hereby, directs all the District Panchayat Officers to Prepare and Publish the Photo Electoral Rolls on **02.09.2025** of all Gram Panchayats in the notified in Schedule-VIII under Section 4 read with Section 3 of Telangana Panchayat Raj Act, 2018, as amended from time to time by adopting the Photo Assembly Constituency Electoral Rolls in toto w.r.t. 01.07.2025 as the qualifying date, as per schedule given below, duly indicating the Ward division as per the procedure mentioned in Section 11(4) of Telangana Panchayat Raj Act, 2018 in **Form –I.**

| Sl. No. | Stages of Preparation and Publication of Electoral Rolls of Gram Panchayats | Schedule |
|---|---|---|
| 1. | Preparation of Draft Photo Electoral Rolls of Gram Panchayats and display Ward wise Electoral Rolls at Gram Panchayat and Mandal Praja Parishad office on: | 28.08.2025 |
| 2. | Meeting with representatives of Political Parties at District level by the District Election Authorities: | 29.08.2025 |
| 3 | Meeting with representatives of Political Parties at Mandal level by concerned MPDOs: | 30.08.2025 |
| 4. | Receipt of objections if any on re-arrangement of Rural Assembly voters into Ward wise Gram Panchayat Electoral Rolls: | From 28.08.2025 to 30.08.2025 |
| 5. | Disposal of objections by the DPO: | 31.08.2025 |
| 6. | Final Publication of Ward wise Photo Electoral Rolls of Gram Panchayats by the District Panchayat Officer: | 02.09.2025 |

Sd/- I. RANI KUMUDINI
State Election Commissioner

To
All the District Panchayat Officers & Addl. District Election Authorities in the State
All the MPDOs & Asst. District Election Authorities in the State.
All the Chief Executive Officers & Addl. District Election Authorities in the State
**Copy to:**
All the Collectors and District Election Authorities for necessary action except Hyderabad and Medchal Malkajgiri Districts
All the Additional Collectors (Local Bodies) and Addl. District Election Authorities except Hyderabad and Medchal Malkajgiri Districts
The Director, Panchayat Raj & Rural Employment & Election Authority, Telangana, Hyderabad for follow up action.
The Principal Secretary to Government, PR & RD Department, Telangana, Hyderabad.

//Attested//
Joint Secretary

# నిడమనూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ......శరత్ చంద్ర పవార్



నల్లగొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:26 మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో నిడమనూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది.అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు,స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి రౌడీ షీటర్స్ వివరాల పై వివరాలు అడిగి తనికి చేసి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,హాలియా సిఐ సతీష్ రెడ్డి,నిడ్మనూర్ యస్ఐ సురేష్ మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



# మట్టి గణేష్ ల పంపిణీ తో పర్యావరణాన్ని పరిరక్షించవచ్చు

జిల్లా ఎస్పీ.... శరత్చంద్ర పవర్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:26 నల్లగొండ జిల్లాకేంద్రం లోని నాగార్జున డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో క్రెడై బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్రెడై బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు మట్టి గణపతుల పంపిణీ అనేది మంచి నిర్ణయని,గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా పండుగను నిర్వహించుకోవాలని,గణపతులను ప్రతిష్టించే ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, నవరాత్రి ఉత్సవాలకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అందరూ మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మట్టి గణేష్ ప్రతిమలను గన్ని బ్యాగులో పెట్టి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎస్పి కే శివరాం రెడ్డి క్రెడై రాష్ట్ర కార్యదర్శి శ్రీ బండారు ప్రసాద్ , క్రెడై అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , క్రెడై ఛైర్మెన్ ఏచురి భాస్కర్ , ఎలక్ట్ ప్రెసిడెంట్ అమంచి రాజలింగము ,ప్రధాన కార్యదర్శి నాంపల్లి మనోహర్, కోశాధికారి దూదిపాలా వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షులు ఎదుళ్ల శ్రీధర్ రెడ్డి , ఆవుల శ్రీనివాస్, ఆర్గానైసింగ్ సెక్రటరీ వంగల అనిల్ రెడ్డి , కార్యదర్శిలు రామ రావు , పృధ్వి రాజు, వాకర్స్ సభ్యులు డాక్టర్ పుల్లా రావు , జి లింగయ్య , గుర్రం వెంకన్న , కర్నాటి విష్ణు, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షా కార్యదర్శులు కర్నాటి యాదగిరి ,కట్టా సంపత్ పాల్గొన్నారు.

# గండీడ్ మండలంలో ప్రజా సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ



గండీడ్ ఆగస్టు 26 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో ఈరోజు భారీ నిరసన ర్యాలీ జరిగింది. మండల బిజెపి అధ్యక్షులు కె. విజయ్ కుమార్ రెడ్డి . అధ్యక్షతన విశ్వ భారతి కాలేజీ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఎమ్మార్వో, ఆఫీస్ లో ఆర్ ఐ కి. ఎంపీడీవోలకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప , రాష్ట్ర సీనియర్ నాయకులు ఏవి రాములు, మాజీ ఎంపిటిసి కొమిరి లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా.వెన్న ఈశ్వరప్ప గారు మాట్లాడుతూ. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. గ్రామాల్లో అభివృద్ధి జరగడం లేదని, కేంద్ర ప్రభుత్వం నిధులతోనే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా పార్టీ కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ లక్ష్మయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఏవి రాములు, మాజీ బిజెపి మండల అధ్యక్షులు ప్రభు నాయక్, మైపాల్ గౌడ్, శంకర్ నాయక్, జర్నల్ సెక్రటరీలు కుదుముల రాజు, మాజీ జర్నల్ సెక్రెటరీలు నరహరి రెడ్డి, శ్రీనివాసులు, బీజేవైఎం మండల అధ్యక్షులు రవీందర్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు సంటెం వెంకటయ్య, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నర్సింలు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు బాలయ్య, మహిళ అమోర్చా మండల అధ్యక్షురాలు రాజేశ్వరి రెడ్డి, ఉపాధ్యక్షులు బద్రీశ్వర్, వివిధ గ్రామాల భూత అధ్యక్షులు సంగమేశ్వర్, రెడ్డిపల్లి బోయిన్ కృష్ణయ్య, రఘు, బాలయ్య, వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఫోటోగ్రఫీ పోటీలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:26 ఫోటోగ్రఫీ పోటీలో జాతీయస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల జాతీయ ఫోటోగ్రఫీ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన సాక్షి సీనియర్ ఫోటోజర్నలిస్టు కంది భజరంగ్ ప్రసాద్ ను మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఫోటోగ్రఫీలో ఇప్పటివరకు 80 అవార్డులు రావడం జిల్లాకే ఖ్యాతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది బజరంగ్ ప్రసాద్ జాతీయ ఫోటోగ్రఫీ గోల్డ్ మెడల్, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఫోటో అవార్డు పొందినందుకుగాను మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గాదె వినోద్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, మాజీ కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, సుంకరి బిక్షం గౌడ్, బిక్షపతి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# 48 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు..

ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో ?10 లక్షల రూపాయలతో మరియు బయమ్మపల్లి గ్రామంలో ?38 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం అలాగే పలు సీసీ రోడ్లు మరియు డ్రైనేజీల నూతన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేసిన ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో మరియు బయమ్మపల్లి గ్రామంలో 38 లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచాయతీ భవనం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసుకోవడం జరిగిందని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని అన్నారు. గత పాలకులు పేద ప్రజలందరూ నడ్డి విరిచి వారు మాత్రం లాభాల్లో ఉన్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# టీ ఎల్ ఎం మేళా విజయవంతం



గండీడ్ ఆగస్టు 26 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో టీ ఎల్ ఎం మేళా ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన మరియు రిబ్బన్ కటింగ్ చేసిన మండల ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి ఎంఈఓ రుద్రారం జనార్ధన్, గండీడ్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ సల్కార్పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి వెన్నచేడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రవిబాబు, గండీడ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చిన్న వార్వల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, వెన్న చెడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల కప్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, టీజీ యూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హీరాలాల్, పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు ఎ. శ్రీనివాస్ రెడ్డి, టి ఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య పి ఆర్ టి యు తెలంగాణ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి టీజీయు ఎస్ మండల అధ్యక్షులు రవీందర్ సి పి ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య ఆర్.పి ఇబ్రాహీం బాద్ కృష్ణారెడ్డి అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా సేవారత్న పురస్కారాల ప్రదానం



శేరిలింగంపల్లి ప్రతినిది, ఆగస్ట్ 26 (ప్రజాగొంతుక) : తమతమ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడూ సముచిత గుర్తింపు లభిస్తుందనీ, అటువంటి వారికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సేవారత్న పురస్కారాలు అందించడం ఎంతో ప్రోత్సాహకరమని ముఖ్య అతిథిగా విచ్చేసిన హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం మాదాపూర్ డివిజన్ స్వాతి హైస్కూల్ లో కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్యక్షతన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మదర్ థెరీసా చిత్రపటానికి పూలమాలలు వేసి, క్రొవ్వొత్తులు వెలిగించి అంజలి ఘటించారు. సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి వివిధ రంగాలలో విశేషమైన సేవలందించిన అయిదుగురు సేవా మూర్తులకు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా హాజరైన రాగం మల్లికార్జున యాదవులు సేవారత్న అవార్డులను (దుశ్శాలువ, జ్ఞాపిక, పగిడి, తాంబూలం) ప్రదానం చేశారు. శ్రీమతి ఎన్.సుజాత, ఎన్. శ్రీకాంత్, శ్రీ రాంమోహన్ (సత్యసాయి సేవా దళ్ సభ్యులు), డాక్టర్ రఘు అరికపూడి (సామాజికవేత్త), శ్రీ పాటూరి వెంకటేశ్వర్లు (వ్యక్తిత్వ వికాస నిపుణులు, సామాజిక వేత్త) ఈ పురస్కారాల్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ " ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పడిన నాటి నుండీ చేస్తున్న అనేక సేవాకార్యక్రమాల్ని చేస్తుంది. దీనిలో భాగంగా వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేసేవారిని గుర్తించానుకోవడం మంచి నిర్ణయం. ఇటువంటి పురస్కారాల వల్ల నిజంగా పని చేసేవారికి ఎంతో ఆత్మతృప్తి లభిస్తుందని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు ప్రశంసించారు. పేదల్లో మళ్ళీ అత్యంత పేదవాళ్ళకు, కుష్టు రోగులకు, ఎయిడ్స్ బాధితులకు వ్యాధిగ్రస్తులకు ప్రేమతో సేవ చేశారు. సుమారు 45 సంవత్సరాలు పాటు భారతదేశంతో సహా ప్రపంచంలో అనేక దేశాలలో ఉన్న వేలాదిమంది పేదవాళ్లకు, వయోవృద్ధులకు మదర్ థెరీసా తన సేవలను విస్తరించారు. ఆమె అల్బీనియాలో పుట్టి, అనేక దేశాలలో జీవించినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఆమెకు గౌరవనీయమైన పౌరషత్వాన్ని ప్రకటించాయి. అంత గొప్ప సేవకురాలు పేరుతో ఈ పురస్కారాలు ఇవ్వడంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కి ఉన్న గొప్ప ఆశయం తెలుస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్, స్వాతి హైస్కూల్ కరస్పాండెంట్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విఫణి కుమార్, ఎం.బసవ లింగం, సత్యసాయి సేవాసమితి, సభ్యులు డా.రామన్న, బి.వి.కే.రావు, సుబ్బారావు, మూర్తిగారు, జి.వి.రావు, విష్ణు ప్రసాద్, శివరాం కృష్ణ, పాలం శీను, విద్యార్థులు తదితరులు. పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 27 ఆగస్టు 2025

# గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలపాలి



వికారాబాద్ జిల్లాలో కలిపి చార్మినార్ జోన్ లోకి తీసుకోవాలి లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం ప్రజల సమస్యలను గాలికి వదిలేసిన అధికార పార్టీ నాయకులు స్థానిక ప్రజల సమస్యలను పట్టించుకోని అధికార పార్టీ నాయకులు ఎందుకు బిజెపి నేత ఓ బి సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్న ఈశ్వరప్పగండీడ్ ఆగస్టు 26 (సామాజిక తెలంగాణ) మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం నాడు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి నేత ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. వెన్న ఈశ్వరప్ప హాజరై ఆయన మాట్లాడుతూ గండీడ్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో కలిపి చార్మినార్ జోన్ లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చార్మినార్ జోన్ లోకి గండీడ్ మండలాన్ని కలిపితేనే స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి పొందే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగులు విద్యార్థులు రకరకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సమస్యలు పట్టవా ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే అధికారం ఎందుకని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ సత్తా చూపించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మండలంలో బిజెపి పార్టీ నుంచి ఎంపీపీ జడ్పిటిసి గెలిసి చూపించాలని వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.వివిధ గ్రామాల్లో బిజెపి పార్టీ నుంచి పోటీ చేసిన ప్రతి సర్పంచిని గెలిపించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో. మాజీ ఎంపీపీ సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొమిరే లక్ష్మయ్య, బిజెపి సీనియర్ నాయకులు ఏవి రాములు, మాజీ బిజెపి మండల అధ్యక్షులు ప్రభు నాయక్, మైపాల్ గౌడ్, శంకర్ నాయక్, జర్నల్ సెక్రెటరీలు కుడుముల రాజు, మల్లయ్య, మాజీ జర్నల్ సెక్రటరీలు నరహరెడ్డి, శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు రవీందర్, కిషన్ మోక్ష మండల అధ్యక్షులు సంటెం వెంకటయ్య, ఎస్సీ మోక్ష మండల అధ్యక్షులు నర్సింలు, ఎస్టీ మోక్ష మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, ఓబీసీ మోక్ష మండల అధ్యక్షులు బాలయ్య, మహిళ మోక్ష మండల అధ్యక్షురాలు రాజేశ్వరి రెడ్డి, ఉపాధ్యక్షులు బద్రిశ్వర్, వివిధ గ్రామాల భూత అధ్యక్షులు సంగమేశ్వర్, రెడ్డి పల్లి బోయిన్ కృష్ణయ్య, రఘు, బాలయ్య, వివిధ గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మండలంలో సమస్యలను పరిష్కరించాలి..

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బంగారు మహేష్ ఆధ్వర్యంలో మండలంలోని సమస్యల గురించి మండల తాసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ హాజరయ్యారు.వారు మాట్లాడుతూ రైతులకు సన్న వడ్ల కు బోనస్ 500 ఇస్తానని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కాబట్టి ఇంతవరకు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య మరియు మండల కేంద్రంలో మరియు మండలం లోని అన్ని గ్రామాలలో అన్ని బీటీ రోడ్లు ధ్వంసం అయినాయి. కాబట్టి వాటి స్థానం లో కొత్త రోడ్లు వేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. అలాగే స్థానిక సంస్థ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని. మరియు ప్రతి గ్రామంలో చెరువులు కుంటలు నింపాలని వారి డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లలో వారి కార్యకర్తకు మాత్రమే ఇందిరమ్మా మీ ఇల్ల ను మంజూరు చేయడం సిగ్గు చేయడానికి అన్నారు, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేయాలని వారు కోరారు,అలాగే ప్రతి గ్రామంలో పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి. బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు గద్ద రాజు, జలంధర్ ఉపాధ్యక్షులు చక్రపాణి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కక్కర్ల గణేష్, జిల్లా నాయకులు బేజాడి సిద్ధులు, చిమ్ముల నరేందర్ రెడ్డి, చంద్రమౌళి , శీలం కోటి రాజు, మరియు నాయకులు కనకయ్య, రాము, పిట్టల ఎల్లయ్య,రాంబాబు, కిషన్, భాస్కర్,మల్లేష్ మరియు బూత్ అధ్యక్షులు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం : కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 26 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని కలగకూడదని మట్టితో చేసిన విగ్రహాల వలన నీటి కాలుష్యం, వాతావరణ కాలుష్యం జరుగుతుందని ప్రతిఒక్కరూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని అన్నారు. గణనాథుడు మిమ్మల్ని అన్నివేళలా దీవించాలి అని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్ వాసులందరికి ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, బస్వయ్య, సుజాత, చంద్రకళ, రోజా, కళ్యాణి, కుమారి, లక్ష్మి, గౌసియా, కుటుంబరావు, మోహన్ రావు, కుమార్, హనుమంత్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులతో తహసిల్దార్ శ్రీనివాస్ సమావేశం.



ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అరులైన కుటుంబాలకు రూ:లు 20,000 వేలు,హార్దిక సహాయం అందించడానికి కృషి చేయాలని తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్ మహిళా సంఘాల సభ్యులను కోరారు. ఈ మేరకు మంగళవారం సమావేశం నిర్వహించారు .అన్ని గ్రామాలలో ఈ పథకం గురించి ప్రచారం చేసి అరులైన వారి నుంచి దరఖాస్తులు వచ్చేలా చూడాలన్నారు .ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు పద్మ, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు, మహిళ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వి కళాశాల ముందు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట :భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ వి డిగ్రీ కళాశాల ముందు విద్యార్థులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అడ్మిషన్లు జాయిన్ చేయించుకునేటప్పుడు ఎలాంటి ఫీజులు కళాశాలకు చెల్లించేది లేదని చెప్పి నమ్మించి, ఇప్పుడు మాత్రం వేలల్లో ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత 20 రోజులుగా కళాశాలకు తిరుగుతున్నప్పటికీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదన్నారు. కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థులు పలు ఎంట్రన్స్ పరీక్షలు రాసి కౌన్సిలింగ్ కు హాజరు కావాల్సి ఉందన్నారు కౌన్సిలింగ్ జరుగుతున్నప్పటికీ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనకు లోనవుతున్నారన్నారు. ఉన్నత చదువులు చదవాలనే పేద విద్యార్థుల ఆకాంక్ష నెరవేరడం లేదన్నారు.స్టేషన్ నుండి విడుదలైన అనంతరం విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు కు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. తక్షణమే విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని లేనిపక్షంలో ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పులుసు శ్రవణ్, గణేష్ నాగరాజు మనీ శివ, దివ్య తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన ప్రమాణాలు పెంచేందుకే టిఎల్ఎం మేలా



మహమ్మదాబాద్ ఆగస్టు 26ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ లోఅట్టహాసంగా టీఎల్ ఎం మేళా: ఉపాధ్యాయులకు బోధన ప్రమాణాలు పెంచేందుకు టీఎల్ఎం మేలా ఎంతో ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి రాజు నాయక్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి అన్నారు.మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన టి ఎల్ ఎం మేళ అట్టహాసంగా నిర్వహించారు. మహమ్మదాబాద్ మండలంలోనిప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల టీచర్లు వారు తయారుచేసిన వివిధ రకాల బోధనోపకరణాలు స్టాల్లలో ఉంచారు. ఎంఈఓ రాజు నాయక్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి,న్యాయ నిర్ణేతలు జగదీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రకాష్ ,స్టాళ్లను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజు నాయక్ మాట్లాడుతూ బోధన అభ్యసన సామాగ్రి వలన ఉపాధ్యాయులకు బోధన ప్రమాణాలతో పాటువిద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని అలాగే ఉపాధ్యాయులకు బోధన ప్రమాణాలు మెరుగుపడతాయనిఅన్నారు



## బీరన్న గుడి చుట్టూ పడారికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజ్జన...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలోని బాయమ్మపల్లి గ్రామంలో కురుమ సంఘ ఆరాధ్య దైవం బీరన్న గుడి చుట్టూ పడారి గోడ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. దాదాపు రూ.3 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శంకుస్థాపన చేసి, కురుమ సంఘ నాయకుల సమక్షంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ కురుమ సోదరుల కోరిక మేరకు పడారి నిర్మాణం చేపట్టుతున్నామని, త్వరలో పనులు పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం కురుమ సంఘం తరపున ఎమ్మెల్యేకు శాలువాతో సన్మానం చేశారు.ఈకార్యక్రమంలో కురుమ సంఘ అధ్యక్షుడు దయ్యాల మల్లయ్య, గౌరవ అధ్యక్షుడు దయ్యాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దయ్యాల సమ్మయ్య, మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ సర్పంచ్ పడాల రాజు, అంకం రమేష్, పిట్టల రవికుమార్, దేవాదాయక ధర్మకర్తలు కట్కూరి సమ్మిరెడ్డి, శ్రీనివాస్, కంకణాల భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొమురయ్య, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరదనీటి కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 26 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి ఎన్క్లేవ్ కాలనీ నుండి బొల్లారం మెయిన్ రోడ్డు వరకు రూ 1 కోటి 50 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే వరద నీటి కాలువ నిర్మాణం పనులను మంగళవారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ఇంజనీరింగ్ విభాగం జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా 1.50 ఒక కోటి యాభై లక్షల రూపాయల నిధులతో వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ విభాగం జలమండలి అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని పనులలో జాప్యం లేకుండా పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## ఏసీబీకి చిక్కిన మద్దూరు మండల “ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్” ఈ.సీ బండకిందిపరశురాములు.



(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:26:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) ఇంజనీరింగ్ కన్సల్టెంట్ బండకింది పరుషరాములు, మంగళవారం నాడు “మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫైళ్ళ చెక్ కొలతను ధ్రువీకరించడం మరియు పూర్తిచేయడం మరియు బిల్లు ఆమోదం కోసం ఉన్నతాధికారులకు పంపడం కోసం” అధికారిక సహాయం చేయడానికి ఒక వ్యక్తి నుండి 11,500 రూపాయల లంచం డిమాండ్ చేసి స్వీకరించినప్పుడు, అవినీతి నిరోధక శాఖ అధికారులు డైరెక్ట్ గా పట్టుకున్నారు. ఏ.ఓ వద్ద నుండి 11,500 రూపాయల లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనవసర ప్రయోజనం పొందడానికి ఏ.వో తన విధులను నిర్వర్తించడంలో అనుచితంగా మరియు నిజాయితీగా వ్యవహరించాడు. అందు కారణంగా సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం,ఈ.సీ, ఏ.వో ని, బండకింది పరుషరాములు ను అరెస్టు చేసి అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరుస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలియజేశారు.

పాపన్నపేట
మండలం
ప్రజలకు
అధికారులకు
అనాధికారులకు
వినాయక చవితి
శుభాకాంక్షలు

ఇట్లు
ప్రజాగొంతుక
రిపోర్టర్
పాపన్నపేట
ఎం ఏ బి ఈ డి

